

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 126 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 28 ఫిబ్రవరి 2026 | వెల : 4/-

# కాంగ్రెస్, బీజేపీ కుట్రలు తేటతెల్లమయ్యాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఈ కేసులో కాంగ్రెస్, బీజేపీ కుట్రలు తేటతెల్లమయ్యాయి

రాజకీయ కుట్రలో భాగమే ఈ కేసు అని తేలిపోయింది



హైదరాబాద్

ఢిల్లీ లిక్కర్ కేసులో చివరికి న్యాయమే గెలిచిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,. ఢిల్లీ లిక్కర్ కేసు సాకుతో కేజ్రీవాల్ సర్కారు కూల్చారని, ఆ కేసు వల్ల బీఆర్ఎస్ నష్టపోయిందన్నారు కేటీఆర్. ఈ కేసులో కాంగ్రెస్, బీజేపీ కుట్రలు తేటతెల్లమయ్యాయమన్నారు. రాజకీయ కుట్రలో భాగమే ఈ కేసు అని తేలిపోయిందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫామ్‌హౌజ్‌కు కేటీఆర్ బయల్దేరి వెళ్లనున్నారు. ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో ఉన్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో..కేటీఆర్ భేటీ కానున్నారు.తాజా పరిణామాలపై కేసీఆర్‌తో చర్చించనున్నారు కేటీఆర్. ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్‌కు క్లీన్‌చిట్‌తో పాటు కవితకు క్లీన్‌చిట్ అంశాలను చర్చించే అవకాశం ఉంది. ఇక రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేసే అంశంపై కూడా చర్చించే అవకాశం ఉంది.



## దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు రావాలి

- ప్రభుత్వం, పరిశ్రమలు, విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే సంస్కరణలు ఫలితాలుగా మారుతాయన్న మోదీ
- గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసింది
- పరిశ్రమలకు ఆర్థిక సంస్థలు ఆచరణాత్మక పరిష్కారాలతో అండగా నిలిచి మార్కెట్ నమ్మకాన్ని పెంచాలి
- కాగితంపై ఉన్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో విజయాలుగా సాకారం అవుతాయి

# హింస ఏ సమస్యకూ పరిష్కారం కాదు



- మావోయిస్టు నేతల లొంగుబాటుపై అసెంబ్లీలో ప్రకటన చేస్తా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- చట్టపరిధిలో వారు ఏమైనా చేసుకోవచ్చన్న ముఖ్యమంత్రి
- చట్టాలను ఉల్లంఘిస్తే మాత్రం ప్రభుత్వం తన పని తాను చేస్తుంది
- ప్రస్తుత పరిస్థితుల్లో తుపాకీ పట్టుకుంటే నడవదని మాజీ మావోయిస్టు కీలక వ్యాఖ్య
- సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయిన మాజీ మావోయిస్టులు
- దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్న

హైదరాబాద్

మావోయిస్టు కీలక నేతల లొంగుబాటుపై అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. మావోయిస్టు మాజీ అగ్ర నాయకులు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్నలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సచివాలయంలో సమావేశమైన విషయం తెలిసిందే. భేటీ అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలోకి వచ్చిన తర్వాత చట్టపరిధిలో వారు ఏమైనా చేసుకోవచ్చని తెలిపారు. చట్టాలను ఉల్లంఘిస్తే మాత్రం ప్రభుత్వం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. - మిగతా3లో

## మోదీ, అమిత్‌షా కుట్ర



- అరవింద్ కేజ్రీవాల్
- లిక్కర్ స్కాం కేసులో నిర్దోషిగా విడుదలైన తర్వాత, కేజ్రీవాల్ బీజేపీపై తన దాడిని ఎక్కుపెట్టారు
- తనపై తప్పుడు కేసులు బనాయించి,తనను ఆమ్ ఆద్మీ పార్టీని అంతం చేయాలని ప్రధాని మోదీ, అమిత్ షా ద్వయం కుట్ర పన్నింది
- లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలకు స్పందిస్తూ, తనపై, తన పార్టీపై వచ్చిన అన్ని ఆరోపణలు నిరాధారమైనవి

## ఇరాన్‌తో ఉద్రిక్తతలు



- ఇజ్రాయెల్ ఎంబసీ అధికారులకు అమెరికా రాయబారి కీలక ఆదేశాలు
- వెంటనే ఇజ్రాయెల్‌ను వీడాలని రాయబారి ఆదేశాలు
- ఇప్పటికిప్పుడు భయపడాల్సిందేమీ లేనప్పటికీ, దేశం వీడితే మంచిదని సూచన
- అమెరికా వెళ్లడానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని స్పష్టీకరణ





## తమిళనాడులో ప్రజాస్వామ్యానికి గొప్ప చరిత్ర

- ఒకే దశలో అసెంబ్లీ ఎన్నికలు!
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్
- ప్రాచీన కాలం నుంచే తమిళనాడులో కుడవోలై విధానం
- అది ప్రపంచానికి ఆదర్శం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు

# వేగం పెంచుతున్న అధికార పార్టీ

- గ్రామీణ ప్రాంతాల్లో పట్టు సాధించడమే లక్ష్యంగా అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్
- నలుగురు కీలక మంత్రులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
- రాబోయే ఎన్నికల నాటికి ప్రజల్లోకి బలంగా వెళ్లేందుకు ఈ సబ్ కమిటీ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయనుంది
- గ్రామీణ మౌలిక సదుపాయాలు, పెండింగ్ పనులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ఈ ప్లాన్ ప్రధానంగా దృష్టి సారించనుంది



హైదరాబాద్

తెలంగాణలో త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం పాలనలో వేగం పెంచింది. గ్రామీణ ప్రాంతాల్లో పట్టు సాధించడమే లక్ష్యంగా అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని సర్కార్ నలుగురు కీలక మంత్రులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తం కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. రాబోయే ఎన్నికల నాటికి ప్రజల్లోకి బలంగా వెళ్లేందుకు ఈ సబ్ కమిటీ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయనుంది. గ్రామీణ మౌలిక సదుపాయాలు, పెండింగ్ పనులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ఈ ప్లాన్ ప్రధానంగా దృష్టి సారించనుంది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ ప్రణాళికను క్షేత్రస్థాయిలో అమలు చేసేలా ప్రభుత్వం యంత్రాంగాన్ని సిద్ధం చేస్తోంది. ప్రభుత్వ వ్యూహం ప్రకారం.. రాబోయే మూడు నెలల - మిగతా3లో



## 'న్యాయ వ్యవస్థపై నేను పెట్టుకున్న నమ్మకం నిలబడింది'

- ఢిల్లీ మద్యం కేసులో కోర్టు తీర్పుపై కవిత
- ఢిల్లీ మద్యం పాలసీ కేసును కొట్టివేసిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు
- ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్, కవిత, మనీశ్ సిసోదియాకు విముక్తి

హైదరాబాద్

ఢిల్లీ మద్యం పాలసీ వ్యవహారం కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు భారీ ఊరట లభించింది. ఈ కేసులో విచారణ జరిపిన న్యాయస్థానం నిందితులందరిపైనా ఉన్న కేసులను కొట్టివేసింది. ఈ మేరకు సీబీఐ అభియోగాలు మోపిన 23 మందికి విముక్తి కల్పించింది. ఈ కేసులో కవితతో పాటు ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోదియాకు కూడా ఊరట లభించింది. నిందితుల పేర్లను డిశ్చార్జ్ చేస్తూ - మిగతా3లో



## రసవత్తరంగా తమిళ రాజకీయాలు

- డీఎంకేలో చేరిన జయ నమ్మినబంటు పన్నీర్‌సెల్వం
- డీఎంకే ప్రధాన కార్యాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో కండువా కప్పుకున్న పన్నీర్ సెల్వం
- రాజకీయ మనుగడ కోసం అధికార పార్టీ తీర్థం

# బెల్లంపల్లిలో నూతన మున్సిపల్ పాలకవర్గం పదవి బాధ్యతల స్వీకారం..







**బెల్లంపల్లి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన దావా స్వాతిరమేష్ బాబు,వైస్ చైర్మన్ రంగంశెట్టి సత్యనారాయణ పదవి బాధ్యతలు స్వీకరించారు.కార్యక్రమం బెల్లంపల్లి శాసనసభ్యుడు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.మున్సిపల్ కమిషనర్ సంపత్ పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షం లో నూతన చైర్మన్, వైస్ చైర్మన్,లు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.ఎమ్మెల్యే శాలువాతో వారిని సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రతి వార్డులో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని,వెంటనే పరిష్కారం చూపాలని సూచించారు.ఫీల్డ్‌లో ఉంటేనే పాలన బలపడుతుంది.పట్టణ అభివృద్ధే మన లక్ష్యం అని స్పష్టం చేశారు.బెల్లంపల్లి,సమగ్రాభివృద్ధికి తన సంపూ ర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ మాట్లాడుతూ. ..ఎమ్మెల్యే నాయకత్వంలో పట్టణంలో కాంగ్రెస్ మరింత బలపడిందని పేర్కొన్నారు .ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా నూతన పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన కౌన్సిలర్లు, చైర్ పర్సన్ దావా స్వాతిరమేష్ బాబు,వైస్ చైర్మన్ రంగంశెట్టి సత్యనారాయణల,ను ఘనంగా సన్మానించారు. పట్టణ అధ్యక్షుడు మూచర్ల మల్లయ్య,మండలాల అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకారంతో బెల్లంపల్లి మున్సిపల్ పాలనలో కొత్త అధ్యాయం ప్రారంభమైనట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పట్టణ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని నేతలు అభిప్రాయపడ్డారు.

# అక్రమ బీడీ కంపెనీపై చర్యలేవి..

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కంపెనీ యజమానులు..

ఇక్కడి నుండి బీడీ కంపెనీ తొలగించాలని స్థానికుల ఆవేదన..





**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి27( సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో అక్రమంగా బీడీ కంపెనీలు ఇళ్ల మధ్యలో నిర్వహించడం వలన స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బీడీని వేడి చేసి బట్టీలో కాల్చినప్పుడు వాటి ద్వారా వచ్చేటటువంటి అనార్థపు పొగతో చుట్టుపక్కల నివాసులు అనారోగ్యానికి గురవుతున్నట్లు వారు తెలిపారు. చుట్టుపక్కల స్థానికులు కొంతమంది ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని,కొంతమంది స్థానికుల మామూలు దోస్తానాతో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని బీడీ కంపెనీ ఏర్పాటు చేసి తమ వ్యాపారాన్ని “మూడు పువ్వులు ఆరు కాయలుగా“ కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. బీడీ కంపెనీ మేనేజర్ డొంక తిరుగుడు సమాధానాలతో అధికారులను ప్రశ్నించగా ఎవరు కూడా కంపెనీ ఏర్పాటు చేయడానికి అనుమతులు ఇవ్వలేదు అని అధికారులు తెలిపారు.అక్కడ ప్రాంతాన్ని పరీక్షించకుండానే కంపెనీ నిర్వహించడానికి అనుకూలమైనదా కాదా అనేది చూడకుండానే ఆన్లైన్లో అప్లై చేసుకుని ఆన్లైన్ సర్టిఫికెట్లు చూపిస్తూ స్థానికులను కంపెనీ యజమాన్యం బురిడీ కుట్టిస్తున్నరు. గ్రామపంచాయతీ నుండి కిరాణా షాపు లేదా ఏదైనా వస్తువులను అమ్ముకోవడానికి అనుమతులు తీసుకుంటూ..ట్రేడ్ మార్క్ లైసెన్స్ తీసుకొని బీడీ కంపెనీని నడిపిస్తున్నట్లు తెలుస్తుంది .ఇదే విషయం పంచాయతీ సెక్రెటరీని ప్రశ్నించగా నేను స్టోరేజ్ పెట్టి కిరాణా షాపులకు ఇచ్చేటటు వంటి ట్రేడ్ మార్క్ మాత్రమే ఇచ్చామని బీడీ కంపెనీకి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని అధికారి తెలిపారు. “సూర్యరేఖ“వార్తకు స్పందిం చిన పంచాయత్ సెక్రెటరీ కంపెనీ నిర్వాహకుడికి నోటీసులు పంపించినట్లు, త్వరలోనే అక్కడి నుండి కంపెనీ తొలగించడానికి ప్రయత్నిస్తామని తెలిపా రు.

## విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..

**ఉప్పల్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ..**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**ఉప్పల్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో చేపట్టగా,ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు,గురువులు మరియు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.బిఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలి.

**కల్యాణలక్ష్మి,షాది ముభారక్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**ఉప్పల్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** ఉప్పల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 151క ల్యాణలక్ష్మి,షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఉప్పల్ మండల తహసిల్దార్ పూల్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయలతో తులం బంగారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సకాలంలో చెక్కులు మంజూరు అయ్యేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం ఇచ్చి మాటను నిలుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల రెవెన్యూ కార్యాలయం సిబ్బంది, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 28వ వార్డులో మున్సిపల్ నిర్లక్ష్యం స్వయంగా మోరీలు తీసుకున్న ఎంసీపీఐయు పార్టీ నాయకుడు



**బెల్లంపల్లి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** బెల్లంపల్లి 28వ వార్డులో మున్సిపల్ సిబ్బంది కొరత కారణంగా పారిశుధ్య సమస్యలు తీవ్రంగా మారాయని, ఎన్నిసార్లు ఫోన్ చేసినా అధికారులు స్పందించలేదని ఎంసీపీఐయు పార్టీ 28వ వార్డు అభ్యర్థి,పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసిలేటి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు.గత నెల రోజులుగా మోరీలు మూసుకుపోయి దుర్వాసన వ్యాపిస్తు న్నప్పటికీ, సిబ్బంది కొరత ఉంది, రేపు మాపు వస్తాం అంటూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన తెలిపారు. దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని చెప్పారు.ఇంటి పరిసరాలు పొరుగువారిని దృష్టిలో పెట్టుకొని, చివరకు చేసేదేమీ లేక నిస్సహాయంగా తానే చెమ్మస్ పట్టుకుని మోరీలను శుభ్రం చేయాల్సి వచ్చిందని వెల్లడించారు. ప్రజలకు దుర్వాసన రాకుండా చేయాలనే ఉద్దేశంతో తన ఇంటి చుట్టూ కాలువను స్వయంగా తీసినట్లు పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రతి వార్డుకు తగిన సిబ్బంది నియమించి పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూడాలని ఎంసీపీఐయు పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు.

## జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్,ను కలసిన రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ మందా మకరందు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మందా మకరందు శనివారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్,వి.కర్ణన్ ను హెడ్ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన మందా మకరందుకు కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు.రాజేంద్రనగర్ జోన్ లో ప్రగతిలో అభివృద్ధి కార్యక్రమాలు,శానిటేషన్,తదితర అంశాలను చర్చించారు. అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు ,శానిటేషన్ కార్యకలాపాలు క్షేత్ర స్థాయిలో మరింత ప్రభావవంతంగా చేపట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ కు కమిషనర్ దిశా నిర్దేశం చేశారు.

## మాలమహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా చీగూరు ఆనంద్ నియామకం..






**బెల్లంపల్లి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** మాలమహానాడు మంచిర్యాల జిల్లాశాఖ అధ్యక్షుడిగా బెల్లంపల్లి టౌన్‌కు చెందిన చీగూరు ఆనంద్ నియమించినట్లు సంస్థ జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ వి.ఎల్.రాజు ప్రకటించారు.ఈ మేరకు నియామక ఉత్తర్వులు ఆనంద్‌కు పంపినట్లు తెలిపారు.ఆయన రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారని,ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు.మాలల ఆత్మగౌరవం,రాజ్యాంగ హక్కుల పరిరక్షణ,సామాజిక న్యాయం సాధన,మాలల అభివృద్ధి మరియు భవిష్యత్ కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచన మార్గంలో ఆనంద్ పోరాటం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎస్సి వర్గీకరణ రద్దు కోసం బలమైన ఉద్యమాన్ని చేపడతారని తెలిపారు.మార్చి రెండో వారంలో మాలమహానాడు మంచిర్యాల జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.జిల్లా అధ్యక్షుడు చీగూరు ఆనంద్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తారని చెప్పారు.ఈ నియామక సమాచారం మాలమహానాడు తెలంగాణ రాష్ట్రశాఖ అధ్యక్షుడు జె.ఎన్. రావుకు అందజేసినట్లు తెలిపారు.

# గాంధీ సరోవర్ ప్రాజెక్ట్

## అభివృద్ధి మంత్రామా? పర్యావరణ విధ్వంసమా?

**హైదరాబాద్ :** హైదరాబాద్ లైఫ్ లైన్ అయిన మూసీ నదికి పూర్వ వైభవం తీసుకురావాలనే పట్టుదలతో తెలంగాణ ప్రభుత్వం 'గాంధీ సరోవర్' అనే ప్రతిష్టాత్మక రిజర్వాయర్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. బండ్లగూడ ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా అటు వరదల ఉధృతిని అరికట్టడంతో పాటు, ఇటు నగరం నడిబొడ్డున పర్యావరణ సమతుల్యతను కాపాడాలని అధికారులు భావిస్తున్నారు. మూసీ సుందరీకరణలో భాగంగా రాబోయే ఈ మార్పు నగర ముఖచిత్రాన్నే మారుస్తుందని ప్రభుత్వం గట్టిగా నమ్ముతోంది. అయితే, మ్యాప్‌లో గీసిన ఈ ప్లాన్ క్షేత్రస్థాయిలో ఉన్న వేలాది కుటుంబాల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. ముఖ్యంగా మధుపార్క్ వంటి కాలనీలు ఈ ప్రాజెక్టు వల్ల పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం పొంచి ఉండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు లోనవుతున్నారు. అభివృద్ధి అనే పదానికి అర్థం తమ ఇళ్లను కూల్చడమేనా అని మధుపార్క్ నివాసితులు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. దశాబ్దాల కాలంగా రూపాయి రూపాయి పోగేసి, ఎన్నో కలలతో కట్టుకున్న తమ గూడు ఒక్క రాత్రిలో అక్రమ కట్టడంగా మారిపోవడం వారిని కలిచివేస్తోంది. మార్కింగ్‌ల పేరుతో అధికారులు తిరుగుతుంటే, రేపు తమ పరిస్థితి ఏమిటన్న ఆందోళనతో ఆ ప్రాంత వాసులకు కంటిమీద కునుకు కరువైంది. కేవలం ఒక ప్రాజెక్టు కోసం తరతరాలుగా ఉంటున్న మనుషులను రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం నుండి ఎలాంటి స్పష్టమైన భరోసా లభించకపోవడం ఈ కాలనీల్లో నిరసన జ్వాలలు ఎగిసిపడటానికి ప్రధాన కారణమైంది. ఈ వివాదంలో అత్యంత కీలకమైన అంశం చట్టపరమైన పత్రాలు. స్థానికుల వద్ద అన్ని అనుమతులతో కూడిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు ఉండగా, ఇప్పుడు ప్రభుత్వం ఆ ప్రాంతాన్ని బఫర్ జోన్ లేదా ఎఫ్.టి.ఎల్ పరిధిలోకి వస్తుందని ప్రకటించడం గందరగోళానికి దారితీసింది. ఇన్నాళ్లూ మున్సిపల్ పన్నులు వసూలు చేసి, కరెంటు కనెక్షన్లు ఇచ్చి, రిజిస్ట్రేషన్లు చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు అకస్మాత్తుగా అవన్నీ నిబంధనలకు విరుద్ధమని చెప్పడం విడ్డూరంగా ఉందని బాధితులు వాపోతున్నారు. చట్టబద్ధంగా కొనుక్కున్న ఆస్తులకు రక్షణ లేకపోతే సామాన్య మధ్యతరగతి మనిషి ఎవరిని నమ్మాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ డాక్యుమెంట్ల పంచాయితీ ఇప్పుడు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పెద్ద యుద్ధంగా మారింది. మరో కోణంలో చూస్తే, ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నగర భవిష్యత్తు కోసం అనివార్యమైనదిగా చూస్తోంది. మూసీ నదికి వచ్చే భారీ వరదలను నియంత్రించకపోతే భవిష్యత్తులో హైదరాబాద్‌కు ముప్పు తప్పదని, అందుకే గాంధీ సరోవర్ వంటి రిజర్వాయర్లు అవసరమని అధికారులు వాదిస్తున్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడం ద్వారా నగరానికి కొత్త కళ వస్తుందని, పర్యావరణ పరంగా కూడా ఇది ఎంతో మేలు చేస్తుందని వారి వాదన. బాధితులకు తగిన పరిహారం అందిస్తామని లేదా డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇస్తున్నప్పటికీ, తమ సొంత ఇళ్లను వదిలి ఇరుకు గదుల్లోకి వెళ్లడానికి ప్రజలు ఏమాత్రం సిద్ధంగా లేరు. ప్రస్తుతం బండ్లగూడలో పరిస్థితి నివ్వుకణికలా ఉంది. ఒకవైపు సర్వేలు నిర్వహిస్తున్న అధికారులు, మరోవైపు తమ ఇళ్లను కాపాడుకోవడానికి ప్రాణాలకు తెగించి పోరాడుతున్న ప్రజలతో ఆ ప్రాంతం నిరంతరం యుద్ధభూమిని తలపిస్తోంది. అభివృద్ధి పేరుతో సామాన్యుల హక్కులను కాలరాయవద్దని పౌర సమాజం నుండి కూడా మద్దతు లభిస్తోంది. ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మొండిగా ముందుకు తీసుకెళ్తుందా లేక ప్రజల విజ్ఞప్తులను మన్నించి తన ప్రణాళికను సవరిస్తుందా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఏది ఏమైనా, అభివృద్ధి కింద నలిగిపోతున్న సామాన్యుడి ఆవేదన మాత్రం హైదరాబాద్‌లో పెద్ద చర్చకు దారితీసింది.



### అప్పుడు 12... ఇప్పుడు 50

హైదరాబాద్ మహానగరానికి మణిహారంగా భావిస్తున్న మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మూసీ తీర ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇక్కడ ప్రతిపాదించిన గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం కిస్మత్‌పురా, దర్గా డివిజన్ల పరిధిలో భూసేకరణ చేపట్టనున్నట్లు రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి అధికారికంగా వెల్లడించారు. ఈ మేరకు ప్రాథమిక నోటిఫికేషన్ కూడా జారీ కావడంతో స్థానికంగా ఈ అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు బండ్లగూడ జాగీర్, ఉప్పర్‌పల్లి పరిధిలోని పలు కీలక నిర్మాణాలను అధికారులు స్వాధీనం చేసుకోనున్నారు. ముఖ్యంగా మధు పార్క్ రిడ్జ్ వంటి ప్రముఖ అపార్ట్‌మెంట్లు కూడా 50 మీటర్ల బఫర్ జోన్ పరిధిలోకి వస్తుండటంతో వాటి భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది. గతంలో ఈ ప్రాంతంలో బఫర్ జోన్ నిబంధనలు వేరుగా ఉన్నప్పటికీ, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేసింది. దీనివల్ల గతంలో అనుమతులు పొంది నిర్మించిన భవనాలు కూడా ఇప్పుడు ప్రభుత్వ సేకరణ పరిధిలోకి రాక తప్పని పరిస్థితి ఏర్పడింది. చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే, 2004 సంవత్సరంలో మూసీ బఫర్ జోన్ కేవలం 12 మీటర్లుగా మాత్రమే ఉండేది. అయితే నది పరిరక్షణ, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా 2012లో ఈ పరిమితిని 50 మీటర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో మధు పార్క్ రిడ్జ్ వంటి భారీ నివాస సముదాయాలు ఇప్పుడు బఫర్ జోన్ పరిధిలోకి వచ్చాయి. అప్పట్లో నిబంధనల ప్రకారమే అనుమతులు పొందినప్పటికీ, ప్రస్తుత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్మాణాలను సేకరించడం అనివార్యమని రెవెన్యూ అధికారులు స్పష్టం చేస్తున్నారు. బాధిత కుటుంబాలకు భరోసా ఇస్తూ, ప్రభుత్వం ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తుందని ఆర్డీవో హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల ప్రకారం అపార్ట్‌మెంట్ వాసులకు పరిహారం చెల్లించి, ఆ తర్వాతే ఆయా నిర్మాణాలను స్వాధీనం చేసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కేవలం బలవంతంగా ఖాళీ చేయించడం కాకుండా, చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరిస్తామని స్పష్టం చేశారు. భూసేకరణలో పారదర్శకత పాటిస్తూ, బాధితుల నుంచి వచ్చే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు ప్రభుత్వం తరపున అధికారులు వివరించారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రణాళిక ప్రకారం మొత్తం 83 ఎకరాల 13 గుంటల భూమిని సేకరించాల్సి ఉంది. ఈ భారీ విస్తీర్ణంలో ఉన్న ప్రైవేటు భూములు, నివాస ప్రాంతాలను గుర్తించి, వాటి యజమానులతో సంప్రదింపులు జరిపేందుకు యంత్రాంగం సిద్ధమైంది. కేవలం అపార్ట్‌మెంట్లు మాత్రమే కాకుండా, నది పరివాహక ప్రాంతంలోని అన్ని రకాల ఆక్రమణలు, బఫర్ జోన్ ఉల్లంఘనలపై అధికారులు నిశితంగా దృష్టి సారించారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం దశల వారీగా ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతోంది. ఉన్నఫళంగా ఇళ్లను ఖాళీ చేయించబోమని, ప్రతి అడుగులోనూ బాధితుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి 60 రోజుల పాటు స్థానికుల నుంచి అభ్యంతరాలు, సలహాలను స్వీకరిస్తారు. ఈ సమయంలో వచ్చే ప్రతిపాదనలను బట్టి తదుపరి చర్యలు ఉంటాయని ఆర్డీవో వెంకట్ రెడ్డి విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం మూసీ నదికి పాత వైభవాన్ని తీసుకురావడమే కాకుండా, నగరవాసులకు ఒక చక్కని పర్యాటక ప్రాంతాన్ని అందుబాటులోకి తీసుకురావడం. గాంధీ సరోవర్ పేరుతో నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఇన్నాళ్లూ అక్కడ నివాసం ఉంటున్న సామాన్యులకు పరిహారం విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు

# ఆర్టీసీ బస్సుల్లో తగ్గిన చార్జీలు

**హైదరాబాద్ :** వేసవికాలంలో ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించేందుకు టీజీఎస్‌ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏసీ బస్సుల్లో టికెట్ల ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. మార్చి 1వ తేదీ నుంచి తగ్గించిన ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే సమ్మర్ మొదలుకావడంతో పగటిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నా యి. ఉక్కబోత కూడా మొదలుకాబోతుంది. దీని వీటి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు ఏసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఆసక్తి చూపిస్తూ ఉంటారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రయాణికులకు ప్రయోజనం చేకూర్చేందుకు హైదరాబాద్‌లో తిరిగే ఏసీ బస్సుల్లో టికెట్ల రేట్లను తగ్గించారు. దీంతో ప్రజలపై భారం తగ్గడంతో పాటు ఎండాకాలంలో హాయిగా ఏసీ బస్సు ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చు. ఏయే బస్సుల్లో ఎంత తగ్గించారు.. తగ్గించిన తర్వాత ఛార్జీలు ఎలా ఉన్నాయి అనే విషయాలు తెలుసుకుందాం. గతంలో మెట్రో డీలక్స్ ఏసీ బస్సుల్లో ప్రతీ నాలుగు కిలోమీటర్లకు టికెట్ ఛార్జీ రూ.30గా ఉండేది. కానీ ఇప్పుడు రూ.25కి తగ్గింది. దీంతో ప్రతీ నాలుగు కిలోమీటర్ల ప్రయాణంపై రూ.5 మేర తగ్గింపు మార్చి 1వ తేదీ నుంచి అమల్లోకి రానుందని టీజీఎస్‌ఆర్టీసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ఈ-మెట్రో ఏసీ బస్సుల్లో గతంలో నాలుగు కిలోమీటర్లకు రూ.35 చొప్పున ఉండగా.. ఇప్పుడు రూ.25కి తగ్గనుంది. ఏకంగా రూ.10 మేర తగ్గనుండటం ప్రయాణికులకు ఊరటగా చెప్పవచ్చు. ఎండాకాలంతో పాటు ఏసీ బస్సుల్లో ఆక్కుపెన్సీ నిండుగా ఉండటం లేదు. ప్రస్తుతం 60 శాతం మాత్రమే ఆక్కుపెన్సీ ఉంటుంది. ధరలు ఎక్కువగా ఉంటాయనే కారణంతో కొంతమంది వెనకడుగు వేస్తున్నారు. ఛార్జీలను తగ్గిండచడం వల్ల ఆక్కుపెన్సీ పెరగడంతో పాటు సమ్మర్‌లో ప్రయాణికులకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో టీజీఎస్‌ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. 1 నుంచి 3 కిలోమీటర్ల దూరానికి మెట్రో డీలర్స్ బస్సుల్లో 0 నుంచి రూ.10 వరకు ఆదా కానుండగా.. ఈ-మెట్రో బస్సుల్లో 5 నుంచి రూ.10 తగ్గుతుంది. ఇక 4-15 కిలోమీటర్ల దూరానికి మెట్రో డీలక్స్‌లలో రూ.5 నుంచి రూ.10, ఈ-మెట్రో బస్సుల్లో రూ.10 నుంచి రూ.15 ఆదా అవుతుంది. ఇక 16 నుంచి 21 కిలోమీటర్ల దూరానికి మెట్రో డీలక్స్‌లలో రూ.10 నుంచి రూ.15, ఈ-మెట్రో బస్సులలో రూ.10 నుంచి రూ.15, 22-30 కిలోమీటర్ల ప్రయాణానికి మెట్రో డీలక్స్,ఈ మెట్రో ఏసీ బస్సుల్లో రూ.5 నుంచి రూ.10 వరకు ఆదా అవుతుంది. కాగా జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 275 మెట్రో డీలక్స్, 90 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు తిరుగుతున్నాయి. వీటిల్లో ఛార్జీల తగ్గింపుతో నగర ప్రజలకు లబ్ది చేకూరనుంది.




## హింస ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం కాదు

-మొదటిపేజీ తరువాయి

అడవుల్లో గడిపి ప్రజాస్వామ్య మార్గాన్ని ఎంచుకున్నందుకు సీఎం అభినందనలు
హింస ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం కాదు: సీఎం రేవంత్‌రెడ్డి
ప్రజల ఆకాంక్షలు ప్రజాస్వామ్యం ద్వారానే నెరవేరుతాయి: సీఎం
ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మావోయిస్టు మాజీ నేతలు
సాయుధ పోరాటాన్ని వీడి ప్రధాన ప్రవంతిలోకి వచ్చేందుకు అవకాశమిచ్చినందుకు కృతజ్ఞతలు
పొరుగు రాష్ట్రాల తరహాలో మెరుగైన పునరావాస ప్యాకేజీలు కల్పించాలి: మాజీ మావోయిస్టులు
లొంగిపోయిన మాజీ మావోయిస్టులకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్న సీఎం
మాజీ మావోయిస్తులకు భద్రత, గౌరవంగా జీవించేలా ప్రభుత్వం సహకరిస్తుంది
రెండేళ్లలో 591 మంది మావోయిస్టులు లొంగిపోయారని వివరించిన డీజీపీ శివధర్‌రెడ్డి
పోలీసుల సమన్వయం, ప్రభుత్వ పునరావాస విధానాలతో జనజీవన ప్రవంతిలో కలుస్తున్నారు

**తుపాకీ పట్టుకుంటే నడవదు: దేవ్‌జీ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అనంతరం మాజీ మావోయిస్టు దేవ్‌జీ కీలక వ్యాఖ్యలు చేశారు. రివార్డు పాలసీని కోటి రూపాయలకు పెంచాలని ఆయన కోరారు. తమకు ఐదెకరాల భూమి ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. భూమి సాధ్యం కాదని ముఖ్యమంత్రి చెప్పారని, కానీ ఇల్లు, ఉద్యోగం, జీవనభృతిపై హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం అనుమతిస్తే జైళ్లలో ఉన్న మావోయిస్టులను కలిసి, ఆ తర్వాత లొంగుబాట్లపై అందరం కలిసి ప్రజలకు బహిరంగ లేఖ రాస్తామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో తుపాకీ సిద్ధాంతం నడవదని ప్రజలకు వివరిస్తామని అన్నారు.

## 'న్యాయ వ్యవస్థపై నేను పెట్టుకున్న నమ్మకం నిలబడింది'

-మొదటిపేజీ తరువాయి




రౌస్ అవెన్యూ కోర్టు ఉత్తర్వులను జారీ చేసింది. మద్యం కేసులో కోర్టు తీర్పు అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కవిత స్పందించారు. 'సత్యమేవ జయతే' అని ఆమె ఎక్స్?లో పోస్టు చేశారు. జైలులో గడిపిన సమయాన్ని ఎవరు తిరిగిస్తారు? : దిల్లీ మద్యం పాలసీ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుపై కవిత మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో కడిగిన ముత్యంలా బయటకు వస్తానని తెలంగాణ ప్రజలకు తాను మొదటి నుంచీ చెబుతున్నానని ఆమె గుర్తు చేశారు. అందరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ కోర్టు తీర్పును వెలువరించిందని తెలిపారు. న్యాయ వ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని కవిత వివరించారు. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని తాను ఎన్నోసార్లు చెప్పానన్నారు. ఈ కేసు వల్ల తాను, తన కుటుంబం 5 నెలల పాటు క్షోభ అనుభవించామన్నారు. కష్ట సమయంలో తనకు అండగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తానని పేర్కొన్నారు. తన కుటుంబానికి దూరమై, 5 నెలలు జైలులో గడిపిన సమయాన్ని ఎవరు తిరిగిస్తారని ఆమె ప్రశ్నించారు. కోర్టు తీర్పు రాకుండానే కొందరు అనుచితంగా మాట్లాడారని మండిపడ్డారు. "మేము ముందు నుంచి ఏదైతే తెలంగాణ ప్రజలకు చెబుతూ వచ్చామో అదేవిధంగా ఇవాళ కోర్టు అందరినీ నిర్దోషులుగా విడుదల చేయడం జరిగింది. ఈ దేశంలో న్యాయవ్యవస్థపై నేను పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముకాకుండా కాపాడింది. రాజకీయపరంగా కేసు పెట్టారని నేను పదే పదే చెప్పిందే నిజమైంది. కడిగిన ముత్యంలా బయటకు వస్తానని నేను ఇంతకు ముందే చెప్పాను. అదేవిధంగా రావడం జరిగింది. నేను జైలులో ఉన్న సందర్భంలో కార్యకర్తలు అనేక సార్లు వారి సొంత డబ్బులు ఖర్చు చేసి దిల్లీకి వచ్చి నాకు, నా కుటుంబానికి అండగా నిలబడ్డారు. వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను"- కవిత, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

సరైన ఆధారాలు లేకుండానే కేసులో ఇరికించారు : విచారణ సందర్భంగా సరైన ఆధారాలు లేకుండానే ఈ కేసులో పేర్లు చేర్చారని విచారణ సందర్భంగా సీబీఐపై రౌస్? అవెన్యూ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని మండిపడింది. నిందితులు తప్పు చేశారనటానికి సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. తగిన ఆధారాలు లేకుండానే కేసులో ఇరికించారని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ విషయంలో సీబీఐ అధికారులపైనే దర్యాప్తు జరగాలని అభిప్రాయపడ్డారు. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా ఇతర నిందితులందరిపై సీబీఐ కేసులు కొట్టివేసింది. నిందితుల డిశ్చార్జ్ పిటిషన్లపై కోర్టులో 45 రోజుల పాటు వాదనలు సాగాయి. నాకు ఈ కేసుతో సంబంధం లేదని ఎన్నోసార్లు చెప్పా : దిల్లీ మద్యం కేసులో తనకు ఏమాత్రం సంబంధం లేదని ఎన్నోసార్లు చెప్పానని, తాను అన్నదే నిజమని ఇవాళ కోర్టు తీర్పుతో తేలిందని కవిత అన్నారు. కొన్ని నెలలపాటు జైలులో ఉంచి మానసికంగా వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు తెలకుండానే వ్యక్తిత్వ హననం చేశారని మండిపడ్డారు. తనపై పెట్టిన కేసువల్లే బీఆర్ఎస్? ఓడిపోయిందన్నట్లుగా తన అన్న కేటీఆర్? పోస్టుచేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి తాను కారణమా? అని ఆమె కేటీఆర్?ను ప్రశ్నించారు. ప్రజలకు ఇళ్లు ఇవ్వకపోవటం, ఉద్యోగాలు ఇవ్వకపోవటం బీఆర్ఎస్ ఓటమికి కారణమన్నారు. మూడు నెలల్లో కొత్తపార్టీ పెడుతున్నా : అభ్యర్థులను మార్చకుండా మళ్లీ వాళ్లకే టికెట్లు ఇవ్వటం బీఆర్ఎస్ ఓటమికి ఓ కారణమని కవిత అన్నారు. దోపిడీదారులకే మళ్లీ టికెట్లు ఇచ్చి ప్రజలపై రుద్దే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అన్నింటికంటే ముఖ్యంగా వారి అహంకార ధోరణే పార్టీ ఓటమికి కారణమన్నారు. ఇవాళ కోర్టు తీర్పును వారికి అనుకూలంగా మార్చుకుని మాట్లాడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ఓటమిని తన మెడలో వేయాలని చూడటం కరెక్ట్ కాదన్నారు. మరో మూడు నెలల్లో కొత్త పార్టీ పెట్టబోతున్నానన్నారు. తనపై పెట్టిన కేసులపై మూడేళ్లుగా ఒంటరిగానే పోరాడుతున్నానని కవిత తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి నాకు ఎప్పుడూ మద్దతు రాలేదన్నారు. పార్టీ పెట్టే ముందే కోర్టు తీర్పు రావటం సంతోషకరమన్నారు.

## వేగం పెంచుతున్న అధికార పార్టీ

-మొదటిపేజీ తరువాయి



పాటు మంత్రులు, ఉన్నతాధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలోనే పర్యటించనున్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు, కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ప్రభుత్వ పనితీరును ప్రజలకు చేరువ చేయడం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రతి నియోజకవర్గంలోనూ అభివృద్ధి పనుల సందడి నెలకొనేలా చూడాలని సబ్ కమిటీ నిర్ణయించింది. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, వంద రోజుల లోపు స్పష్టమైన మార్పు చూపడం ద్వారా ఎన్నికల బరిలోకి దిగాలని ప్రభుత్వం యోచిస్తోంది. అధికారులకు సైతం స్పష్టమైన గడువులను నిర్దేశించి, పనుల్లో జాప్యం లేకుండా పర్యవేక్షించే బాధ్యతను ఈ నలుగురు మంత్రుల కమిటీకి అప్పగించారు.

# సంపాదకీయం

## యుఎస్ బెదిరింపులకు ఇరాన్ తలొగ్గేనా!

ఇరాన్ అమెరికాల మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఏ క్షణమైనా ఇరాన్‌పై దాడి జరిగే అవకాశం ఉన్నందున భారత్ ప్రభుత్వం అక్కడ నివసిస్తున్న భారతీయ ప్రజలు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, పర్యాటకులు అందుబాటులో ఉన్న రవాణా సౌకర్యాలను ఉపయోగించుకుని స్వదేశానికి తిరిగి రావాల్సిందిగా కోరడమైనది. 2025 డిసెంబర్ నుండి ఇరాన్‌లో పౌరసమాజం గౌరవప్రదమైన జీవితం, స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్ర్యం, చట్టబద్ధమైన ఆకాంక్షల కోసం ధైర్యంగా పోరాడుతుంటే అక్కడి అధికార గణం, సైన్యం, పోలీసు వ్యవస్థలు ప్రజలను దారుణంగా అణచివేస్తున్నందుకు కెనడా, జి–7 దేశాలు సైతం ప్రస్తుత ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రకటన చేశాయి. ఆహార ధరలు, కరెన్సీ తరుగుదల, ద్రవ్యోల్బణం వంటి సమస్యలతో నిరాశ చెందిన ప్రజలు ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు చేపట్టారు. తర్వాత జరిగిన పరిణామక్రమాలలో ఇస్లామిక్ ప్రభుత్వాన్నే అంతం చేయాలని తీవ్రమైన ఆందోళనలు మొదలయ్యాయి. ఇరాన్‌లో అంతర్గత పరిస్థితులు కూడా అంతంత మాత్రంగానే ఉన్నట్లు తెలుస్తుంది. 21- ఫిబ్రవరి -2026 కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన వెంటనే ఇరాన్ అత్యున్నత నేత అయతొల్ల అలీ ఖమేనీ పరిపాలనకు వ్యతిరేకంగా అనేక విశ్వవిద్యాలయాలలో నిరసనలు జరిగాయి. గత నెలల్లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలలో పాల్గొని భద్రత దళాల చేతిలో హతమైన ప్రజలను స్మరించుకుంటూ ఆందోళనలు జరిగినట్టు తెలుస్తుంది. టెహ్రాన్‌లోని షరీఫ్ సాంకేతిక విశ్వవిద్యాలయ విద్యార్థులు అయతొల్ల అలీ ఖమేనీ అత్యంత క్రూరమైన నాయకుడనే నినాదాలతో నిరసన తెలుపుతూ ఇరాన్ మాజీ రాజు షా కుమారుడైన రెజా పహ్లవి ఇరాన్ అత్యుత్తమ నేత పదవి అలంకరించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ నిరసనల్లో ప్రభుత్వ మద్దతుదారులైన 'బసీజ్' (ప్రభుత్వ పారా మిలటరీ / స్వచ్ఛంద మద్దతుదారులు) వివిధ ప్రాంతాల్లో నిరసన చేస్తున్న విద్యార్థులతో గొడవపడ్డారు. టెహ్రాన్‌లోని షాహిద్ బెహెష్టి, అమీర్ కబీర్ విశ్వవిద్యాలయాలతో పాటు ఈశాన్య ప్రాంతంలోని మషద్ విశ్వవిద్యాలయంలో కూడా ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు కొనసాగాయి. ఇలాంటి నిరసనలు 1979 నాటి ఇస్లామిక్ విప్లవంలో జరిగిన వాటిని తలపిస్తున్నాయి. అమెరికా విధించిన ప్రత్యక్ష ఆంక్షలు, పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షల వల్ల ఇరాన్‌లో ఆర్థిక సామాజిక సమస్యలు పెరిగిపోయాయి. ఫలితంగా దేశంలోని సామాన్య ప్రజలే బలవుతున్నారు. ప్రపంచ చమురు నిలువల్లో 10%, సహజ వాయువు నిలువల్లో 15% కలిగి ఉండి జింక్, రాగి కూడా విరివిగా లభిస్తుంది. 2026 నివేదికల ప్రకారం ప్రపంచంలోని 20 అతిపెద్ద సైనిక వ్యవస్థలలో ఇరాన్ 16వ స్థానంలో ఉన్నది. యూరోపియన్ యూనియన్, ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జిసి (ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్) ని అధికారికంగా ఉగ్రవాద జాబితాలో చేర్చింది. ఫలితంగా ఐఆర్‌జిసికి చెందిన సైనికుల, అధికారులపై నిషేధం, నిధులు, ఆస్తులు యూరోపియన్ యూనియన్ దేశాలలో స్తంభించిపోతాయి. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ ఒక్క దేశం సైన్యం ఉగ్రవాద జాబితాలో చేర్చబడలేదు. తీవ్రవాద సంస్థలు తప్ప, కానీ మొదటిది ఇరాన్ ఐఆర్‌జిసి మాత్రమే. ఇప్పటివరకు యూరోపియన్ యూనియన్ జాబితాలో 13 మంది వ్యక్తులు, 23 సంస్థలు ఉగ్రవాద జాబితాలో ఉన్నాయి. ఈ ఆంక్షల వల్ల ఇరాన్ ఆర్థిక వ్యవస్థ, ఐఆర్‌జిసి అంతర్జాతీయ అనుసంధాన వ్యవస్థ చాలా మటుకు దెబ్బ తింటుంది. ఐఆర్‌జిసి ని 1979 ఇరాన్ ఇస్లామిక్ విప్లవం తర్వాత స్థాపించారు. దీని ప్రధాన లక్ష్యం నిరంతరం ఇస్లామిక్ వ్యవస్థను కాపాడటం, ఇస్లామిక్ విప్లవాన్ని రక్షించడం. ఐఆర్‌జిసి కేవలం ఇరాన్ అత్యున్నత నేత అయతొల్ల అలీ ఖమేనీకి మాత్రమే జవాబుదారీగా ఉంటుంది. దేశంలోని ఇతరులెవరికీ జవాబుదారీగా ఉండదు. దేశంలో ఇది సైనిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అత్యంత శక్తివంతమైనది. ఐఆర్‌జిసి పాలస్తీనా, యెమన్, సిరియా, ఇరాక్ దేశాలలోని తీవ్రవాద సంస్థలకు, హెజ్బుల్ల, హౌతి వంటి తీవ్రవాద తిరుగుబాటు సంస్థలకు ఆర్థిక, సైనిక సహాయం చేస్తుంది. అమెరికా బెదిరింపుల నేపథ్యంలో ఐఆర్‌జిసి ఈ మధ్యనే చమురు రవాణాలో కీలక పాత్ర పోషించే హార్మోజ్ జలసందిలో భారీ సైనిక విన్యాసాలు నిర్వహించింది. ఇరాన్ మద్దతుదారైన రష్యా ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద సైనిక వ్యవస్థను కలిగి ఉన్నది. కానీ ఇరాన్, రష్యాలు మంచి స్నేహబంధంతో అనేక విషయాల్లో పరస్పరం సహకరించుకున్నప్పటికీ ఇరాన్‌కు మద్దతుగా ప్రత్యక్షంగా అమెరికాతో ఘర్షణ పడేంత మిత్రదేశం కాదు. జూన్ 2025 లో అమెరికా, ఇజ్రాయెల్‌లు ఇరాన్‌పై 12 రోజులో పరిమిత దాడి చేసినప్పుడు రష్యా దాడులను ఖండించింది తప్ప ప్రత్యక్షంగా ఏమీ చేయలేకపోయింది. ఎప్పుడూ స్వంత ఆర్థిక ప్రయోజనాలే ముఖ్యమని భావించే చైనా ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ, 3వ అతిపెద్ద సైనిక వ్యవస, ఇరాన్ చైనాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నప్పటికీ ఇరాన్‌పై అమెరికా చేస్తున్న బెదిరింపులను ఖండిస్తున్నదే తప్ప ప్రత్యక్షంగా చేసింది ఏమీ లేదు. ఆర్థికంగా మనుగడ సాగించడం కోసం చైనాకు పెద్ద ఎత్తున చమురును విక్రయిస్తున్నది ఇరాన్. గమనించాల్సిన విషయం చైనాకు అతిపెద్ద వ్యాపార భాగస్వామి అమెరికాయే. ఒక తుర్కియే మాత్రం ఇరాన్‌కు బహిరంగంగా మద్దతిస్తూ ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతుంది. అదే అమెరికా విషయంలో మెత్తబడుతుంది. 13- జనవరి, -2026లో తుర్కియే ప్రపంచాన్ని హెచ్చరిస్తూ ఇరాన్ అంతర్గత విషయాలలో ఎవరూ జోక్యం చేసుకోవద్దని ఇరాన్‌కు తన అంతర్గత సమస్యలు పరిష్కరించుకునే సత్తా ఉందని పేర్కొన్నది. ఇరాన్‌లో ఏం జరిగినా ఇస్లామిక్, అరబిక్ దేశాలు పెద్దగా స్పందించేటట్లు కనిపించడం లేదు. ప్రస్తుత ఇస్లామిక్ ప్రపంచం ఐక్యంగా లేదు. ఉమ్మడి ప్రయోజనాలు, ఉమ్మడి వ్యూహాలు, నిర్ణయాత్మక యంత్రాంగం లేదు, ముఖ్యంగా అమెరికా ప్రభావానికి లోనవుతున్నాయి. సౌదీ అరేబియా మొదటినుండి ఇరాన్‌ను ప్రత్యర్థిగానే చూస్తుంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ నివేదిక ప్రకారం సౌదీ అరేబియా, ఒమన్, ఖతార్‌లు ఇరాన్‌లో ప్రస్తుత ప్రభుత్వాన్ని పడగొట్టి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ప్రపంచ చమురు మార్కెట్‌లో తీవ్రమైన సంక్షోభం ఏర్పడుతుందని అమెరికాకు నచ్చజెప్పుతున్నాయి. తమ దేశంపై మరోసారి దాడి గనుక జరిగితే మా లక్ష్యాలను, ఈ ప్రాంతంలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలపైకి మళ్ళిస్తామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేస్తుంది. అదే గనుక నిజమైతే అమెరికా నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవచ్చు. అంతర్గతంగా జరుగుతున్న ప్రభుత్వ వ్యతిరేక ప్రజా నిరసనలు, దేశ అస్తిత్వానికి ప్రమాదం ఏర్పడినప్పుడు ప్రమాదకరమైన నిర్ణయాలు తీసుకోవడానికి ఇరాన్ కూడా వెనుకాడకపోవచ్చు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ సర్వసత్తాక అగ్రరాజ్యం అమెరికాతో సమరం అంటే ఏ దేశానికైనా సవాలే. 2026 అమెరికా సైనిక బడ్జెట్ పరిశీలిస్తే 1.01 ట్రిలియన్ డాలర్లు. 2027 నాటికి 1.5 ట్రిలియన్ డాలర్లుకు పెంచి కల్నల్ సైన్యాన్ని (పదాతి, వాయు, సముద్ర, అంతరిక్షంలో కూడా అన్ని విధాలుగా అన్ని వేళల్లో సర్వసన్నద్ధంగా ఉండి ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనే సైన్యం) తయారు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నది. అలాంటిది లభ్యమవుతున్న 2024 లెక్కల ప్రకారం ఇరాన్ దేశ బడ్జెట్ 45 బిలియన్ డాలర్లు, రక్షణ బడ్జెట్ 10.3 బిలియన్ డాలర్లు అంటే ఆర్థికంగా, సైనికంగా, ప్రభావ పరంగా ఏ రకంగానూ మేటి అమెరికాకు సాటిరాని ఇరాన్ ఏ రకంగా అమెరికాతో తలపడినా భారీ నష్టం వాటిల్లక మానదు. అంతరిక్ష యుద్ధానికి అస్త్రులు చాస్తున్న అమెరికాను ఎదిరించడం ఇరాన్‌కు అంత సులువైన విషయమేమీ కాదు. ఈ మధ్యనే వెనెజువెలా అధ్యక్షుడు మధురోను వాళ్ల దేశంలోకి వెళ్లి ఆ దేశ సైన్యాన్ని ఏమార్చి అడ్డువచ్చిన వారిని అంతమొందించి ఎత్తుకొచ్చింది. గమనించాల్సిన విషయం బలవంతుడు యుద్ధంలో గెలవచ్చు. కానీ నష్టం ఇరుపక్షాల వైపు ఉంటుందనేది నిత్య సత్యం.

# వైజ్ఞానిక శాస్త్రాలతోనే ప్రగతి

మానవజాతి పరిణామ క్రమంలో నాటి పాత రాతి యుగం నుండి నేటి డిజిటల్ ఏఐ యుగం వరకు మానవ ప్రగతి ప్రయాణం అద్భుత మైలురాళ్లు దాటుతూ శరవేగంగా ఇప్పటి వరకు కొనసాగింది, రేపటి భవిష్యత్తులో కూడా కొనసాగుతుంది. మనిషి చేయని మాయా విచిత్రాలు లేవు, సృజించని అద్వితీయ అంశాలు కానరావు. అంతర్జాల వల భూగోళాన్ని చుట్టేసి భూమినే కుగ్రామంగా మార్చి వేసింది. ఒకనాటి ట్రంక్ కాల్, ల్యాండ్ ఫోన్, రేడియా, టేప్ రికార్డర్, సిడి ప్లేయర్, బ్లాక్ అండ్ వైట్ టివీ లాంటివి నేడు అంతరించిన జాబితాలో చేరిపోయాయి. వీటన్నింటికీ ధీటైన సమాధానంగా మన శరీరంలో స్మార్ట్‌ఫోన్ ఓ అదనపు అంగమై తిష్టవేసింది. కమ్యూనికేషన్ విప్లవంతో విశ్వ సమాచారం అంతా మన అరచేతుల్లో బంధీ అయ్యింది. మన జీవనశైలిలో విలక్షణ మార్పులు చోటు చేసుకున్నాయి. మానవాళి సాధించిన ఈ అపూర్వ విజయాలకు పునాదిగా వైజ్ఞానిక శాస్త్రం లేదా సైన్స్ ఆవిష్కరణలు నిలుస్తున్నాయి. వైజ్ఞానిక పరిశోధనల ఫలితాల ఆధారంగా అనువర్తనాలను అన్వేషిస్తూ సాంకేతిక లేదా టెక్నాలజీ పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. సైన్స్ అనేది వేర్లు, కాండం అయితే శాఖలు, పూలు, పండ్లు టెక్నాలజీ అవుతాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంతో భూమి కుగ్రామంగా మారి దూరాలు, దేశాల సరిహద్దులు రేఖామాత్రంగా మిగిలి పోయాయి. ప్రపంచం ఏ మూలన ఉన్న వ్యక్తితోనైనా క్షణాల్లో సులభంగా వీడియో కాల్ చేసే వెసులుబాటు కల్పించబడింది. మానవాళి జీవన ప్రమాణాలు కాలక్రమంలో అనునిత్యం మెరుగుపడుతున్నాయి. భారతదేశంలో ఆధునిక వైజ్ఞానిక శాస్త్రం విప్లవానికి, అత్యాధునిక పరిశోధనల పల్లకిని మోసిన ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు ఎందరో మనకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. ఈ సర్వోత్తమ భారత శాస్త్రవేత్తల శ్రేణిలో ముందు వరుసలో నిలిచిన నోబెల్ బహుమతి గ్రహీత సర్ చంద్రశేఖర్ వెంకట రామన్ చేసిన సైన్స్ పరిశోధనలు ప్రపంచానికే దారి దీపంగా నిలిచాయి. 28 ఫిబ్రవరి 1928న సర్ సి. వి. రామన్ భౌతికశాస్త్ర పరిశోధన ఫలితాలుగా "రామన్ ఎఫెక్ట్ (రామన్ ప్రభావం)"ను ప్రతిపాదించి ప్రయోగాత్మకంగా రుజువు చేయడంతో ఆయనకు 1930లో నోబెల్ పురస్కారం దక్కింది. ఈ అద్భుత ఆవిష్కరణకు గుర్తుగా 28 ఫిబ్రవరిన ప్రతి ఏట దేశవ్యాప్తంగా "జాతీయ వైజ్ఞానిక శాస్త్ర దినోత్సవం లేదా నేషనల్ సైన్స్ డే" పాటించడం జరుగుతున్నది. నేటి సైన్స్ పరిశోధన ఫలితాలపైన సిద్ధాంతాలు/ సూత్రాలు/ ప్రతిపాదనలు/ఆవిష్కరణలు రేపటి టెక్నాలజీకి ఊపిరి పోస్తున్నాయి. వైజ్ఞానిక శాస్త్రం నుంచి సాంకేతికశాస్త్రం పుట్టు కొచ్చింది. వైజ్ఞానికశాస్త్రాన్ని ఉపయోగించి మానవాళి జీవితాలను మెరుగుపరడానికి సాంకేతికశాస్త్రం పుట్టుకొచ్చిం ది. ఈ రెండు విభాగాలు నేడు విడదీయరానంతగా కలిసి పోయి 'శాస్త్రసాంకేతిక' రంగాలు లేదా 'సైన్స్ అండ్ టెక్నాల జీ'గా ఆవిర్భవించింది. అంతరిక్ష లోతులు చూడాలన్నా, వ్యవసాయంలో యంత్రీకరణ సంతరించుకోవాలన్నా, విద్యలో విప్లవాత్మక మార్పులు రావాలన్నా, వైద్య ఆరోగ్య రంగం ఆయుష్షను పెంచాలన్నా, వైజ్ఞానిక శాస్త్ర ఆవిష్కరణలే మూల ఆధారంగా నిలుస్తున్నాయి. 2026 జాతీయ వైజ్ఞానిక శాస్త్ర దినోత్సవ ఇతివృత్తంగా "వైజ్ఞానికశాస్త్రంలో మహిళలు : వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు ఉత్ప్రేరకాలు (వూమెన్ ఇన్ సైన్స్ : కటలైజింగ్ వికసిత్ భారత్)" అనబడే అంశాన్ని




తీసుకున్నారు. జాతీయ వైజ్ఞానిక శాస్త్ర దినోత్సవం వేదికగా సైన్స్ పట్ల యువతుల్లో అవగాహన కల్పించడం, 'స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్) రంగాల్లోకి మహిళల ను చేర్పించడం, సైన్స్–టెక్నాలజీ రంగాల వైపుకు యువతుల అడుగులను వేయించడం, మహిళా శాస్త్రవేత్తల్లో పరిశోధనల ను ప్రోత్సహించడం, విద్యాలయాల్లో పలు పోటీలను నిర్వహించడం, ప్రయోగశాలల సందర్శనలు, ప్లానిటోరియం సందర్శనలు, జంతు ప్రదర్శనశాలల సందర్శనలు లాంటి అంశాలను నిర్వహించవచ్చు. నేటి యువతలో టెక్నాలజీ వైపు ఉన్న మక్కువతో పోల్చితే సైన్స్ పట్ల ఆదరణ తగ్గుతున్నది. అర్హులైన యువతీయువకులు కెరీర్‌గా సైన్స్ రంగంలోకి రావడానికి మరింత కృషి జరగాలి. భారత శాస్త్రీయ ప్రగతిలో అద్భుతమైన కృషి చేసిన టాప్ 10 భారతీయ మహిళా శాస్త్రవేత్తలుగా ఆసిమా ఛటర్జీ – కెమిస్ట్ (సైన్స్ విభాగంలో పిహెచ్‌డీ చేసిన తొలి భారతీయ మహిళ ; 1917 – 2006), జానకి అమ్మాళ్ – బోటనీ (సైటోజెనటిక్స్ శాస్త్రవేత్త ; 1897 – 1984), అన్నా మణి (వాతావరణ భౌతిక శాస్త్రవేత్త ; 1918 – 2001), కమలా సోహోనీ (జీవరసాయన శాస్త్రంలో పిహెచ్‌డి ; 1912 – 1998), ఇరావతి కార్వే (భారత తొలి మహిళా ఆంత్రోపాలజిస్ట్ ; 1905 – 1970), రీతు కరిధాల్ – స్పేస్ సైంటిస్ట్ (రాకెట్ వూమెన్ ఆఫ్ ఇండియా), టెసీ థామస్ (మెసైల్ వూమెన్ ఆఫ్ ఇండియా), గగన్‌దీప్ కాంగ్ (వైరాలజీ, వ్యాక్సీన్ సైంటిస్ట్), నందినీ హరినాథ్ (ఇస్రో శాస్త్రవేత్త) లాంటి ఎందరో మహిళా శాస్తిరవేత్తలు నేటి యువతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వీరితో పాటు ఆనందీబాయ్ గోపాల్‌రావ్ జోషీ (తొలి భారతీయ గైనకాలజిస్ట్), రాజేశ్వరి ఛటర్జీ (భారతీయ తొలి మహిళా ఇంజనీర్), కల్పన చావ్లా (మహిళా వ్యోమగామి), డా: ఇందిరా హిందుజా ( భారతీయ తొలి మహిళా ఐవిఎఫ్ స్పెషలిస్ట్), అతిథి పంత్ (అంటార్కిటికా చేరిన తొలి భారతీయ మహిళా ఓషియానోగ్రాఫర్) లాంటి మహిళా శాస్త్రవేత్తలు మన శాస్త్రసాంకేతిక రంగాలను సుసంపన్నం చేస్తూనే నేటి యువతులకు దారి దీపంగా నిలుస్తున్నారు. భారత ప్రథమ నోబెల్ పురస్కారం గ్రహీత అయిన చంద్రశేఖర వెంకట రామన్ 07 నవంబర్ 1888న తమిళనాడులోని తిరుచిరాపల్లిలోని బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. విశాఖపట్నంలోని పాఠశాల విద్య, మద్రాసు యూనివర్సిటీలో బిఎస్సీ, ఎంఎస్సీ పూర్తి చేస్తూ బంగారు పతకాలు పొందారు. 1907–33 మధ్య "ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్" విభాగంలో భౌతికశాస్త్రంలో పరిశోధనలు చేశారు. 28 ఫిబ్రవరి 1928న పారదర్శక యానకం గుండా ప్రయాణించిన కాంతి ధర్మాలు మారుతాయనే అంశాన్ని కనుగొనడం జరిగింది. 'స్కాటరింగ్ ఆఫ్ లైట్' విషయంలో శాస్త్రవేత్త కె ఎస్ కృష్ణన్‌తో కలిసి 'రామన్ ఎఫెక్ట్ (రామన్ ప్రభావం)' అనే దృగ్విషయాన్ని ప్రతిపాదించారు. తన శిష్యరికంలో జిఎస్ రామచంద్రన్, విక్రమ్ సారాభాయ్, శివరామకృష్ణన్, పంచరత్నమ్, శ్రీనివాస కృష్ణన్, రామనాథన్ లాంటి ఎందరో భారత ప్రముఖ శాస్త్రవేత్తలు సైన్స్ రంగంలో ఎనలేని ప్రతిభను ప్రదర్శించారు. ఉద్యోగ విరమణ తర్వాత "రామన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్"ను నెలకొల్పి పరిశోధనలు కొనసాగిస్తూ "సర్" అనబడే గౌరవ బిరుదును పొందారు. భారత అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న"తో పాటు ఫెల్లో ఆఫ్ రాయల్ సొసైటీ, నైట్ బ్యాచిలర్, హ్యూజెస్ మెడల్, లెనిన్ పీస్ ప్రైజ్ లాంటి ఎన్నో పురస్కారాలు పొందిన సర్ సి వి రాన్ 21 నవంబర్ 1970న తుదిశ్వాస విడిచారు. సైన్స్ అనబడే కత్తికి ఇరువైపుల పదును ఉంటుంది. సైన్స్‌ను మానవాళి సంక్షేమానికి లేదా విధ్వంసానికి కూడా వినియోగించవచ్చని నేటి డిజిటల్ యుద్ధాలు రుజువు చేస్తున్నాయి. సైన్స్ రూపొందించిన అణుబాంబులు క్షణాల్లో భూగోళాన్ని మరుభూమిగా మార్చవచ్చని మనకు తెలుసు. సి వి రామన్ చూపిన వైజ్ఞానిక శాస్త్ర బాటన యువభారతం నడుస్తూ ప్రపంచ దేశాలకే మన సైన్స్ పరిశోధనలు స్ఫూర్తి నింపాలని కోరుకుందాం, వికసిత్ భారత్ లక్ష్యాలను 2047 లోపు చేరడానికి యువతులు కూడా తమ వంతు కర్తవ్యాలను నిర్వహించడానికి ముందుకు రావాలని కోరుకుందాం.

# రాజ్యాంగ శిల్పి రాజేంద్రప్రసాద్

భారతదేశానికి అధ్యక్షునిగా రాజ్యాంగం ప్రకారం భాధ్యతలు నిర్వర్తిస్తున్న వ్యక్తిగా ఏ రాజకీయ పార్టీకి చెందకుండా స్వతంత్రుడిగా వ్యవహరించిన ప్రత్యేక వ్యక్తిత్వం భారత తొలి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌ది. ఒక రాష్ట్రపతిగా పక్షపాత ధోరణి లేకుండా, స్వతంత్రంగా వ్యవహరించేందుకు కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుండి వైదొలగి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పిన ఆదర్శ నేత ఆయన. 1957లో రాష్ట్రపతిగా ఎన్నికై, రెండు సార్లు భారత రాష్ట్రపతిని చేపట్టిన ఏకైక వ్యక్తిగా చరిత్ర లో నిలిచారు. దేశానికి మొట్టమొదటి రాష్ట్రపతిగా స్వతంత్రంగా మెలిగి, ప్రధానిని గానీ పార్టీని గానీ రాజ్యాంగ నిర్మాణంలో జోక్యం చేసుకోనీక, తరువాత రాష్ట్రపతులకు ఉదాహరణగా నిలిచారు. ప్రజలు ప్రేమగా, గౌరవంగా 'బాబూ' అని పిలుచుకునే డా. రాజేంద్ర ప్రసాద్ (1884 డిసెంబర్ 3 ? 1963 ఫిబ్రవరి 28) భారత దేశపు మొట్టమొదటి రాష్ట్రపతి. 1950 నుండి 1962 వరకు రెండు సార్లు రాష్ట్రపతిగా బాధ్యతలను నిర్వహించారు. బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగి, భారత జాతీయ కాంగ్రెస్ లో భారత స్వాంతంత్ర్యోద్యమ కాలంలో చేరారు. మహాత్మాగాంధీ మద్దతు దారునిగా 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం, 1941లోజరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. 1946 ఎన్నికల తరువాత నెహ్రూ మంత్రి వర్గంలో ఆహారం, వ్యవసాయం శాఖకు భారత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి. 1948 నుండి 1950 వరకు భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పరచబడిన సంఘానికి అధ్యక్షులు. 1951 సార్వత్రిక ఎన్నికల తరువాత మొదటి భారత పార్లమెంటు ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన నేత. రాజేంద్ర ప్రసాద్ బీహార్ రాష్ట్రంలో శివాన్ జిల్లాలోని జెర్దాయ్ గ్రామంలో 1884లో డిసెంబరు 3 న జన్మించాడు. అతని తండ్రి మహదేవ్ సహాయ్ సంస్కృతం, పర్షియను భాషలలో పండితులు. తల్లి కమలేశ్వరీ దేవి ఎప్పుడూ రామాయణం నుండి కథలు వివరించేది. ఐదవ ఏటనే పర్షియన్ భాష, హిందీ భాష , అంకగణితం ను నేర్చుకోవడానికి ఒక మౌల్వీ (ముస్లిం పండితుడు) దగ్గరకు పంపించ బడ్డారు. తరువాత ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేసారు. 12 సంవత్సరాల వయసులోనే రాజ్‌వంశీ దేవిని వివాహం చేసుకున్నారు. అటు తరువాత విద్యకై పాట్నాలో కె.ఘోష్ పాఠశాలలో చదువుకున్నారు. ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో చేరి కలకత్తా విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై నెలకు రూ.30 ఉపకారవేతనం పొందారు. 1902లో అతడు కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో చేరాడు. మొదట్లో సైన్సు విద్యార్థి. 1904లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి ఎఫ్.ఎ ఉత్తీర్ణుడయ్యారు. అక్కడే 1905లో మొదటి స్థానంలో గ్రాడ్యుయేషన్ చేసారు. అతని అధ్యాపకులలో జగదీష్ చంద్రబోసు, ప్రఫుల్ల చంద్ర రాయ్ మొదలగువారు ఉన్నారు. ఆయన మేధాశక్తికి ఒక ఎక్జామినర్ (పరీక్షకుడు) ప్రభావితుడై అతడి పరీక్షా జవాబు పత్రంపై "పరీక్షకుని కంటే పరీక్షితుడు గొప్పవాడు" అనే వ్యాఖ్య రాశారు. 1917లో కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ. ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. బి.ఎల్. ఆ తర్వాత ఎం.ఎల్. పూర్తి చేసి డాక్టరేట్ కూడా పొందారు. అన్నతో కలిసి స్వదేశీ ఉద్యమాన్నీ నడిపారు. అతడు "ద్వాన్ సమాజం" లో క్రియాశీల సభ్యునిగా సేవలందించారు. అతడు పాట్నా కళాశాలలో1906లో జరిగిన బీహారీ స్టూడెట్స్ కాన్ఫరెన్సు ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఉపాధ్యాయునిగా అనేక విద్యాసంస్థలలో పనిచేసారు. ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ పూర్తి చేసిన తరువాత అతడు బీహార్ లోని ముజఫర్‌పూర్ లాంగట్ సింగ్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా చేరారు. తరువాత ఆ సంస్థకు ప్రధానాచార్యునిగా తన సేవలనందించారు. తరువాత 1909లో కలకత్తాలోని రిప్పన్ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించడానికి గాను ఉద్యోగాన్ని వదిలి వెళ్ళారు. అతడు ఆ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించే సమయంలో కలకత్తా సిటీ కళాశాలలో ఆర్థికశాస్త్ర అధ్యాపకునిగా పనిచేసారు. 1915 లో "మాస్టర్ ఆఫ్ లా" పరీక్షలకు హాజరై ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడై బంగారు పతకాన్ని పొందారు. 1937లో అలహాబాదు విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీని పొందారు. 1916 లో, బీహార్, ఒడిషా రాష్ట్రాల హైకోర్టులలో చేరాడు. తరువాత 1917లో అతడు పాట్నా విశ్వ విద్యాలయంలోని సెనేట్, సిండికేట్ లో మొదటి సభ్యునిగా నియమింపబడ్డారు. న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించిన అనతికాలంలో స్వాతంత్ర్య పోరాటంవైపు ఆకర్షితు డై, 1906లో మొదటి సారి కలకత్తాలో నిర్వహించబడిన భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాల ద్వారా సంబంధాన్ని పెంచుకున్నారు. 2011లో రెండవసారి వార్షిక సమావేశాల సమయంలో జాతీయ కాంగ్రెస్ లో చేరారు. 1916 లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో మహాత్మా గాంధీని కలిసారు. చంపారన్ లో జరగనున్న నిజ నిర్ధారన కమిటీలోనికి తనతో పాటు స్వచ్ఛంద కార్యకర్తగా రావాలని మహాత్మా గాంధీ అతనిని కోరారు. 1918 లో'సర్చ్ లైట్'అనే ఆంగ్ల పత్రికను, ఆ తర్వాత 'దేశ్' అనే హిందీ పత్రికను నడిపారు. 1920లో భారత జాతీయ కాంగ్రెస్ ద్వారా నిర్వహించబడిన సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. అతడు తన లాభదాయకమైన న్యాయవాద వృత్తిని, అలాగే విశ్వవిద్యాలయంలోని అధ్యాపక వృత్తి విధులను తప్పుకున్నాడు. భారతీయ సాంప్రదాయ విధానాలలో విద్యాభ్యాసం అందిస్తున్న బీహార్ విద్యాపీఠాన్ని 1921లో తన మిత్రబృందంతో కలిసి స్థాపించి భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా నడిపారు. 1921లో మహాత్మా గాంధీతో ఒకమారు సమావేశం తరువాత, విశ్వవిద్యాలయంలో తన సెనేటర్ పదవికి రాజీనామా చేశారు. రాజేంద్రప్రసాద్ 1934 అక్టోబరులో బొంబాయిలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు మహాసభలకు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అలాగే 1939లో, నేతాజీ రాజీనామా చేసిన తరువాత, 1947లో ఇంకోసారి, మొత్తం మూడుసార్లు ఆ పదవిని చేపట్టారు. 1942 ఆగస్టు 8 న క్విట్ ఇండియా సంధర్భంగా అరెస్టు చేసి, బాంకిపూర్ కేంద్ర కారాగానికి తరలించారు. దాదాపు మూడు సంవత్సరాల పాటు జైలు శిక్ష తర్వాత, 1945, జూన్ 15 న విడిచిపెట్టారు. 1946 సెప్టెంబరు 2 న ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం జవాహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలో 12 మంది మంత్రులను ఎంపిక చేయగా, రాజేంద్ర ప్రసాద్ ఆహారం, వ్యవసాయ శాఖకు మంత్రిగా పనిచేసారు. 1946 డిసెంబరు 11 న రాజ్యాంగ సభకు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. కృపాలానీ కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజీనామా చేసిన తరువాత 1947 నవంబరు 17 న కాంగ్రెస్ అధ్యక్షునిగా భాద్యతలు స్వీకరించారు. భారత స్వాతంత్ర్యం వచ్చిన రెండున్నర సంవత్సరాల తరువాత 1950 జనవరి 26 న స్వతంత్ర భారత రాజ్యాంగం ఆమోదించ బడింది.

# బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ లో ఉద్యోగ,ఉపాధి అవకాశాలపై ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత వర్క్ షాప్..



**మొయినాబాద్,ఫిబ్రవరి 27(సూర్యరేఖ)** బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై టెక్స్ అకాడమీ వారిచే మొయినాబాద్ లో గల కేజీరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో ఉచిత వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని టెక్స్ అకాడమీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ తెలియజేశారు.ఈ ఉచిత వర్క్ షాప్ లో బాగంగా కేజీరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ సివిల్ డిపార్ట్ మెంట్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.టెక్స్ అకాడమీ కేజీరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ విద్యార్థులకు (బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ గురించి తెలియజేసారు.ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్.సాయిసత్య నారాయణరెడ్డి మాట్లాడుతూ...ఈ ఉచిత వర్క్ షాప్ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధి అవకాశాల కొరకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.ఉచిత వర్క్ షాప్ నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకు ధన్య వాదాలు తెలియజేసారు.అనంతరం కార్పొరేట్ కమ్యూనికేషన్ మేనేజర్ మోహన్ దాస్ మాట్లాడుతూ..ఈ ఉచిత బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ పెంచుతుంది.మరియు మేనేజ్ మెంట్ కు ధన్య వాదాలు తెలియజేసారు.బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ లో ఉన్న ఉద్యోగాలు,అవకాశాల గురించి తెలియజేశామన్నారు.సివిల్ డిపార్ట్ మెంట్ విభాగాధిపతి సౌమ్య సింఘా సుచరిత మాట్లాడుతూ..సివిల్ ఇంజనీర్లు వివిధ రకాల భవన వ్యవస్థలను రూపొందించవచ్చు మరియు కార్యాచరణలను విశ్లేషించవచ్చు అనీ తెలియా జేసారు. హిమా బిందు అసిస్టెంట్ ప్రొఫెసర్ సివిల్ డిపార్ట్ మెంట్ మాట్లాడుతూ...విద్యార్థులు విద్యార్థినిలు ఈ సదవకాశాన్ని విని యోగించుకొని జీవితంలో స్థిరపడాలని కోరారు. షేక్ మొహమ్మద్ నోమాన్ (బి.ఐ.ఎం) ఫెసిలిటేటర్ కమ్ టీమ్ లీడ్ మాట్లాడుతూ.. .బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ సాఫ్ట్వేర్తో సిస్టమ్ డిజైన్ను ఆప్టిమైజ్,సమన్వయ నమూనాలను ఉత్పత్తి చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్స్ అకాడమీ సిబ్బంది,కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (సివిల్ డిపార్ట్ మెంట్)విభాగం అధ్యాపకులు మరియు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నతండ్రి చిన్నతనంలోనే దూరమైనా..తల్లి ప్రోత్సాహంతో కఠిన శ్రమ,

పట్టుదలతో ఐబీపీఎస్ లో ఉద్యోగం సాధించిన నజియానిషాత్



**హైదరాబాద్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా బీబీపేట గ్రామంకి చెందిన నజియా నిషాత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్)పరీక్ష ద్వారా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్లర్క్ గా ఎంపికయ్యారు.కటిక పేద కుటుంబం నుండి వచ్చి,కన్నతండ్రి చిన్నతనంలో దూరమైన తన తల్లి ప్రోత్సాహంతో చదువుకొని,తన ఎలాంటి కోచింగ్ సహాయం లేకుండా ఉద్యోగం సాధించిన నజియా నిషాత్ కి స్నేహితుల నుండి అభినందనలు వెలువడుతున్నాయి.నారాయణ్ ఖేడ్ వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఆచార్య జయశంకర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పిజీ చదివింది. ఈమధ్యే సెంట్రల్ బ్యాంక్ పిఓగా,నేడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్లర్క్ గా ఎంపికవడం ఎంతో మందికి ప్రేరణనిచ్చింది.

## చిలుకూరు బాలాజీ ఆలయ పూర్వ ప్రధాన అర్చకుడు సౌందర్ రాజన్ కన్నుమూత..



**రంగారెడ్డి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** చిలుకూరు బాలాజీ ఆలయ పూర్వ ప్రధాన అర్చకుడు సౌందర్ రాజన్ (90)కన్నుమూశారు.గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. శుక్రవారం చిలుకూరు లోని నివాసంలో తుదిశ్వాస విడి చారు.ఈ మేరకు ఆయన తనయుడు, ఆలయ ప్రస్తుత ప్రధాన అర్చకుడు రంగరాజన్ వెల్లడించారు. కాగా ,సౌందరరాజన్ తన అర్చక సాంప్రదాయాన్ని కొనసాగిస్తూనే ఉన్నత విద్యనభ్యసించాడు. కామర్స్ లెక్చరర్గా చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ స్థాయికి ఎదిగారు.ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్ గా పదవి విరమణ పొందిన తరువాత ఆలయంలో ఉంటూ ఆలయ అభివృద్ధికి కృషి చేసిన ఆయన చిలుకూరు బాలాజీ ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.వీసాల దేవుడిగా నామకరణం వచ్చే విధంగా కృషి చేశారు.సౌందర్రాజన్ మరణవార్త తెలిసి అర్చకలోకం విషాదంలో మునిగిపోయింది. సౌందర్రా జన్ మృతికి సంతాపం తెలిపారు.కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని దైవాన్ని వేడుకుంటున్నారు.

## సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన కార్యక్రమం..



**నిజాంపేట,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ రైతు వేదికలో శుక్రవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ)సౌజన్యంతో సేంద్రియ వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీకాంత్ హాజరై రైతులకు సేంద్రియ వ్యవసాయం యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగింది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను సేంద్రీయ వ్యవసాయం వైపు ప్రోత్సహించే విధంగా వివిధ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.అదేవిధంగా వివిధ పంటలకు సంబంధించి తెగులు నివారణకు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలను గురించి వివరముగా రైతులకు తెలిపారు.అలాగే కల్వకుంట గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు రాజేశ్వర్ రెడ్డి సేంద్రియ వ్యవసాయం గురించి తన అనుభవాలను రైతులతో పంచుకోవడం జరిగింది.జీవామృతం తయారీ మరియు వానపాముల పెంపకంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,ఏఈఓ శ్రీలత,ఎఫ్ పిఓ సభ్యులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణ పనులకై కదలిక..



**నిజాంపేట,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** మండల పరిధిలోని చౌకత్ పల్లి గ్రామం నుండి ధర్మారం గ్రామం మీదుగా బీటీ రోడ్డు మంజూరు కావడంతో శుక్రవారం ఇరిగేషన్ ఏఈ విజయసారధి ఆధ్వర్యంలో కల్వర్టులకు మార్కింగ్ చేయడం జరిగింది.గత కొద్ది రోజులుగా పెండింగ్ గా ఉన్నటువంటి రోడ్డు పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.గ్రామానికి బీటీ రోడ్డు పనులు ప్రారంభానికి కృషి చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపసర్పంచ్ల ఫోరం సూరరా ములు, సూర్యనాయక్,పత్తి,లాలు,బిక్షపతి, జైపాల్,నరేష్ మైపాల్ నాగరాజు, లింగం,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ లో స్వపరిపాలన దినోత్సవం



**నిజాంపేట,ఫిబ్రవరి 27 (సూర్య రేఖ)** మండల పరిధిలోని రాంపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కోవడం జరిగింది. హెచ్ఎం గా నాంచారి రోహిత్, డీఈవోగా కన్నా అర్చిత, ఎంఈఓగా జిశాన్ ఉపాధ్యాయులుగా అజయ్,రహీం,అరవింద్, నితీష్ గౌడ్,నితిన్ చరణ్, దనేష్,సృజన,ఆలియ, మధుకర్ పిఈటిగా మహిధర్ అటెండర్ గా యాడారం యశ్వంత్ వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులైన వేల సందర్భంగా విద్యార్థులను పాఠశాల హెచ్ఎం పద్మా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ యాదమ్మ, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్,చంద్రకాంత్, కుమా రస్వామి, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడి చదవాలి..

జిల్లా విద్యాధికారిణి విజయ





**వెల్దుర్తి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** పదవ తరగతి పరీక్షలే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారిణి విజయ అన్నారు.శుక్రవారం వెల్దుర్తి మండలంలోని కుక్కునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించి విద్యార్థులకు మధ్యాహ్నం వడ్డించే భోజనం పరిశీలించారు.అలాగే పాఠశాలలోని గ్రంథాలయం,సైన్స్ ల్యాబ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....పది పరీక్షలు దగ్గరలో ఉన్నందున విద్యార్థులు కష్టపడి చదవాలని అన్నారు.అలాగే మంచి ఫలితాలు సాధించడానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. పరీక్షల సమయంలో తల్లిదండ్రులు అందించే ప్రోత్సాహం మంచి ఫలితాలు సాధించడానికి దోహదపడతాయన్నారు.విద్యార్థులు మొబైల్ ఫోన్ టీవీలకు దూరంగా ఉండాలన్నారు.మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు పేరు సంపాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్. ఉపాధ్యాయులు పద్మారావు .ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చండి భూలక్ష్మమ్మ ఆలయం వద్ద పూజా కార్యక్రమాలు..





**శివంపేట ,ఫిబ్రవరి27( సూ ర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలం లోని చండీ గ్రామంలో భూలక్ష్మమ్మ ఆలయం వద్ద పుల్లగుర్ల వివేక్ రెడ్డి-శైలజ, సుధీర్ రెడ్డి- సుష్మ, దంపతుల ఆధ్వర్యంలో పెద్దల జ్ఞాపకార్థం చండి గ్రా మం లోని పుల్లగుర్ల వివేక్ రెడ్డి,సుధీర్ రెడ్డి తల్లి స్వరూపా రాణి నేతృత్వంలో భూలక్ష్మ మ్మ అమ్మవారి గుడికి నూతన రంగులు, మరియు అభిషేకం,గణపతి హోమం,చండి హోమం,వేద పండితులు శంకర్ పంతులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా హాజరైన గ్రామ సర్పంచ్ గైనిభైటి ప్రవీణ్ గౌడ్,ఉప్పసర్పంచ్ సౌజన్య నరేష్,గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులు, మరియు ముఖ్యనా యకులు శ్రీనివాస్ రెడ్డి,భానూరి నారాగౌడ్,ఎంచర్ల ఆంజనేయు లు యాదవ్,బసన్నగారి ఆంజనేయులు, అశోక్,రాజశేఖర్,బాల్ రెడ్డి, ఉప్పరి ప్రభు,ఏనుగు బిక్షపతి రెడ్డి,సత్యనారాయణ గౌడ్, కర్ణాకర్,ఉప్పరి సత్యనారాయణ,అంతిరెడ్డిగారి నర్సారెడ్డి,గంటన్న గారి నవీన్,వెంచర్ల పోచయ్య,సుందరం అనిల్ కుమార్, లింగరాజుగౌడ్, పుల్లగుర్ల బాపిరెడ్డి, గ్రామస్తులు,గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు పెద్ద సంఖ్యల్లో పూజా కార్యక్రమాలకు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్,ల బాధ్యత స్వీకరణ





**బెల్లంపల్లి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)**బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన దావ స్వాతి రమేష్ బాబు,వైస్ చైర్మన్ రంగంశెట్టి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ..వార్డుల్లో తిరగండిప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించండి.ఫీల్డ్‌లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది.ప్రతి కౌన్సిలర్ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి..పట్టణ ప్రగతికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలని హిత బోధ చేశారు. ఎమ్మెల్యే సమక్షంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ దావ స్వాతిరమేష్ బాబు పదవి బాధ్యతలను స్వీకరించారు.అనంతరం నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యేకు మున్సిపల్ కమిషనర్ కు వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన దావా స్వాతిరమేష్ బాబు,వైస్ చైర్మన్ రంగంశెట్టి సత్యనారాయణను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు.బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా గెలుపొందిన కౌన్సిలర్లకి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబుకు మున్సిపల్ వైస్ చైర్మన్ రంగంశెట్టి సతీష్,లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు మూచర్ల మల్లయ్య, ఏడు మండలాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,కౌన్సిలర్లు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు

# శ్రీసరస్వతీ శిశు మందిర్ విద్యాలయం పునః నిర్మాణం..



పూర్వీకులు,దాతల ప్రోత్సాహంతో పాఠశాలకు శంకుస్థాపన&భూమిపూజ





**మందమర్రి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** పట్టణంలోని శ్రీసరస్వతీ శిశు మందిర్‌కల్యాణిఖని పాఠశాల పునఃనిర్మాణంలో భాగంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో శంకుస్థాపన,భూమిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. 2 ఎకరాల26గుంటల స్థలంలో 1972లో ప్రారంభమైన పాఠశాల సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా సంస్కారవంతమైన విద్యాను అందిస్తూ ఎందరినో ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దిన పాఠశాలకు మరల పూర్వ వైభవం తెచ్చేందుకు రాబోయే 50 సంవత్సరాలు నిలబడేలా నూతన హంగులతో నిర్మించాలని సంకల్పించిన పూర్వవిద్యార్థి పరిషత్, ప్రబంధకారిణి ప్రోత్సాహంతో,ఆచార్య బృందం ఆధ్వర్యంలో,దాతల సహకారంతో పునఃనిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ,సరస్వతీ విద్యాపీఠం నుండి పతకమూరి శ్రీనివాసరావు, రావుల సూర్యనారాయణ,రాజారెడ్డి పాల్గొన్నారు .వేద మంత్రాల నడుమ భూమిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం శ్రీధర్ దంపతులు పూజలో పాల్గొన్నారు.భూమి పూజ అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ...శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలకు దశాబ్దాల నుండి పాఠశాలకు ఆదరణ ఉందని,సమాజంలో వచ్చిన మార్పు కారణంగా (సీబీఎస్ఈ)ఇంగ్లీష్ మీడియం వచ్చిందని, పోటీని తనుకునేందుకు పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం కూడా పొందుపరచామని, పాఠశాలకు పూర్వ వైభవాన్ని తీసుకురావడమే ముఖ్య ఉద్దేశమని వక్తలు తెలియజేశారు.ప్రతి ఒక్క పూర్వ విద్యార్థితో పాటు సమాజ శ్రేయస్సు కోరుకునే ప్రతి ఒక్కరూ దీనిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సంస్కృతికి,సమాజ శ్రేయస్సుకు నిలువుటద్దంగా నిలిచే శిశు మందిరాలను నిర్మించుకోవాలనే ఆకాంక్షతో అందరూ ముందుకు కధం తొక్కలని,ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యమై శ్రీసంస్వతి శిశు మందిర్ పాఠశాలను నిర్మించుకో వాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి మహోత్తర కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని,వారి సహాయ సహకారాలను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సంఘట మంత్రి పథకమూరి శ్రీనివాస్,ప్రాంత ప్రశిక్షణా ప్రముఖ రావుల సూర్యనారాయణ,పూర్వవిద్యార్థి పరిషత్ సహాసంయోజక్ సి.రాజారెడ్డి, సామాజిక వేత్త డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్,బిజెపి నాయకులు అందుగుల శ్రీనివాస్, వ్యాపార సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్,డాక్టర్ విష్ణువర్ధన్ రావు ,దేహేగాం గోవిందరావు ,పొడిపాక విద్యాసాగర్, సూరం లక్ష్మీనారాయణ, దొంతుల సారయ్య ,ప్రబంధ కారిణి సభ్యులు ,ప్రధాన ఆచార్యులు, ఆచార్యులు, పూర్వాచార్యులు, విద్యార్థులు పోషకు లు పట్టణ పూర్వ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం..







**వెల్దుర్తి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** వెల్దుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశం శుక్రవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా విద్యాధికారిణి విజయ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం జిల్లా విద్యాధికారిణి మాట్లాడుతూ... పాఠశాలలో నేర్చుకున్న విద్య బుద్ధులు పదిమందికి ఉపయోగపడే విధంగా ఉండాల న్నారు.మంచి అలవాట్లను అలవర్చుకొని పదిలో మెరుగైన ఫలితాలు సాధించి ఇటు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరును సంపాదించి పెట్టాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో ముఖ్యమని, కష్టపడి చదివితేనే భవిష్యత్తు బంగారు బాట అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య,జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గంగల రమేష్. గ్రామ సర్పంచ్ ఆదర్శ్,ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మాధురి, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు. పాల్గొన్నారు.

# డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు..





**చెన్నూర్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భీమారం మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ..డ్రైవర్లకు కంటి చూపు సరిగా ఉండటం అత్యంత అవసరమని,చూపు లోపాల వల్ల రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించ వచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ రాజేందర్,రాజశేఖర్,లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తల అభ్యున్నతి కోసం పాటుపడతాం..

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి



**నిజాంపేట,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అభ్యున్నతి కోసం పాటుపడతానని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండలం చౌకోత్ పల్లి గ్రామానికి చెందిన మాడావత రాజు,నూతన ఐజాక్ మిల్లర్ కొనుగోలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా వచ్చి ఐజాక్నును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గోపరి నర్సింలు,రెడ్డిశెట్టి రవీందర్,బత్తుల సుదర్శనం, మురళి,పరశురాములు,లంబాడి దుర్గా,రవి,శ్రీను,నర్సింలు,వడ్డే రాజు, ఉన్నారు.

## "సూర్యరేఖ"దినపత్రిక కథనానికి స్పందన..

తాత్కాలిక రోడ్డుపై డాంబర్ రోడ్డు ఏర్పాటు..



**నిజాంపేట,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామ శివారులో గల బ్రిడ్జి వద్ద ఉన్నటువంటి తాత్కాలిక రోడ్డుకు డాంబర్ రోడ్డు వేయడం జరిగింది.పలుమార్లు "సూర్యరేఖ" దినపత్రికలో రోడ్డుపై కథనాలు ప్రచురితం కాగా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి డాంబర్ రోడ్డు వేయించారు.దీంతో ప్రయాణికులు వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ రోడ్డుకు ఇరువైపులా ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.అలాగే కృంగిపోయి ఉన్నటువంటి బ్రిడ్జి పనులు కూడా త్వరతగతిన ప్రారంభించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు.

## ముగిసిన వార్డు సభ్యుల రెండవ విడత శిక్షణ కార్యక్రమం



**అందోల్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** రాయికోడ్ మండలంలోని ఆదర్శపాఠశాలలో మండల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు గ్రామాల వార్డు సభ్యుల రెండవ విడత శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ.. .వార్డు సభ్యులందరు తమ తమ వార్డులకే పరిమితం కాకుండా గ్రామంలో తిరుగుతూ గ్రామ సమస్యలను సర్పంచ్,ఉపసర్పంచ్, అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేలా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వివిధ గ్రామాల వార్డు సభ్యులు,మాటూరు గ్రామ సర్పంచ్ అభిబాబి, పంచాయతీ సెక్యూరిటీ జావిద్ పాషా, ఉపసర్పంచ్ నాగరాజు, వార్డ్ మెంబర్లు కాజామియా, నర్సింలు,పటేల్ మేస్త్రి,నర్సింలు,నాగమ్మ మొగులయ్య,నస్రిన్ బేగం,అంబిక రాజు,కర్నే సంతోషమ్మ, మాటూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ మక్సూద్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి..

రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి27(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ రోడ్లపై వాహనాలు నడిపే క్రమంలో అప్రమత్తంగా ఉండాలని,రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. తెలంగాణలో సురక్షితమైన రోడ్ల కోసం సజీవంగా చేరుకోవాలంటూ పిలుపుని చ్చారు.2వ దశ ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ...తాగి డ్రైవింగ్ చేయడం,అతివేగం వల్ల కలిగే ప్రభావం,రక్షణాత్మక డ్రైవింగ్ చిట్కాలు,హెల్మెట్ల వాడకం,సీట్ బెల్టుల వాడకం,సురక్షితమైన డ్రైవింగ్ చిట్కాలు,లేన్ డ్రైవింగ్ యొక్క ప్రాముఖ్యత,డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఓవర్‌టేకింగ్ చిట్కాలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 25మంది సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట భాజపా ధర్నా





**మందమర్రి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** పట్టణ అభివృద్ధి నిలిచిపోయిందని,ప్రజలు రోజువారీ ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మండల మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు అక్కల రమేష్,పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్,లు మాట్లాడుతూ...పట్టణంలో అనేక సంవత్సరాలుగా ప్రత్యక్ష మున్సిపల్ ఎన్నికలు జరగకపోవడం వలన ప్రజల సమస్యలను పట్టించుకునే ప్రజాప్రతినిధులు లేరని మండిపడ్డారు.పట్టణ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పరిస్థితి దయనీయంగా మారిందని, ప్రధాన రహదారులకు మాత్రమే పరిమితమైపోయి కాలనీలు,పల్లెల్లో చెత్తతో దుర్వాసన వ్యాపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు .పట్టణ పోస్ట్ ఆఫీస్ నుంచి సింగరేణి ఎంవీటీసీ కార్యాలయం వరకు రోడ్డు వెడల్పు చేయకపోవడం ,సెంట్రల్ లైటింగ్ లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరగకపోవడంతో ప్రజలు రోజూ ఇబ్బందులు పడుతున్నారని,కనీసం గంటసేపు నీటి సరఫరా కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలోని అసంపూర్తిగా ఉన్న కమర్షియల్ కాంప్లెక్స్‌ను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని,పోలీస్ స్టేషన్ పక్కన అలాగే ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఉన్న అక్రమ కట్టడాలను ప్రజా అవసరాల కోసం సద్వినియోగం చేయాలని వారు కోరారు. పట్టణంలో 50 వేల జనాభా ఉన్నప్పటికీ స్మశాన వాటికలో అవసరమైన సౌకర్యాలు లేకపోవడం దురదృష్టకరమని, వెంటనే సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్న స్థితిలో ఉండడం,నీటి వసతి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.పాల చెట్టు ఏరియాలోని లెదర్ పార్క్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించి,గతంలో శిక్షణ పొందిన వారికి ఉద్యోగాలు కల్పించాలని అన్నారు.మార్కెట్ ప్రాంతం,పాత బస్టాండ్ పరిసరాల్లో ఫ్లెక్సీల ఏర్పాటుతో రాకపోకలకు అంతరాయం కలుగుతోందని ,టాక్స్ కట్టని ఫ్లెక్సీలు,కాలం చెల్లిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివి దీక్షితులు,రొడ్డ మోహన్,రంగు శ్రీనివాస్,కర్రావుల వినయ్, దుర్గరాజ్, చారి, కొంతం రాజు,శనిగారపు శ్రీనివాస్, గాదె రాములు, కళ్యాణం శ్రీనివాస్, అభిలాష్, శేఖర్, శ్యామ్, శనిగారపు సంధ్య, గణపతి, చిట్టం పల్లి శ్రీనివాస్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంతో 15వ స్ట్రక్చర్ మీటింగ్



**మందమర్రి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన శుక్రవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులతో 15వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశాన్ని(స్ట్రక్చర్ మీటింగ్) నిర్వహిం చారు .సింగరేణి కార్మికుల సమస్యలు, ఉత్పత్తి, ఉత్పాదకత,సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి పలు అంశాలపై ఈసమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది.కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో జి.ఎం.రాధాకృష్ణ మాట్లాడుతూ.. .సంస్థ అభివృద్ధిలో కార్మిక సంఘాల పాత్ర కీలకమైందని పేర్కొన్నారు .సింగరేణి సంస్థ ఉత్పత్తి,ఉత్పాదకత పెంపుతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు.గత సమావేశంలో ప్రస్తావించిన సమస్యల పరిష్కార పురోగతిని కూడా నాయకులతో సమీక్షించారు.కార్మిక సంఘం ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించినట్టు జి.ఎం వెల్లడించారు.ఉత్పత్తి లక్ష్య సాధనలో గతంలో చూపిన సహకారం మాదిరిగానే ఇకముందు కూడా యాజమాన్యానికి కార్మిక సంఘాలు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టుజి.ఎం జి.ఎల్.ప్రసాద్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,డీజీఎం పర్సనల్ అశోక్,కె.కె గ్రూప్ ఏజెంట్ రాంబాబు,ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, ఏరియా ఇంజనీర్ ఈ&ఎం బాలాజీ భగవతి, డీజీఎం ఐఈడి కిరణ్ కుమార్,ఏరియా స్టోర్స్ డీజీఎం సురేష్, డీజీఎం వర్క్ షాప్ ఈ&ఎం దూప్ సింగ్,సివిల్ ఎస్.ఇ. శ్రీధర్, ఏరియా క్వాలిటీ మేనేజర్ ప్రదీప్, డివైపీఎం సందీప్, ఏఐటీయూసీ మందమర్రి వైస్ ప్రెసిడెంట్ సుదర్శనం,సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి.రమణ ఇతర అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# 19 బిలియన్ క్యూబిక్ మీటర్ల కోల్ బెడ్ మిథేన్ అన్వేషణకు సింగరేణికి అవకాశం..



**మందమర్రి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** బొగ్గు పొరల్లో లభ్యమయ్యే మిథేన్ వనరుల అన్వేషణలో సింగరేణి కీలక పాత్ర పోషించే అవకాశాలు ఏర్పడ్డాయి .సింగరేణి సంస్థకు13 దశాబ్దాల బొగ్గు అన్వేషణ అనుభవం ఉండటంతో, కోల్ బెడ్ మిథేన్(సిబిఎం)అన్వేషణలో భాగస్వామ్యం కావాలని కేంద్ర పెట్రోలియం,సహజ వనరుల మంత్రిత్వశాఖ ప్రతినిధులు సూచించారు. శుక్రవారం సాయంత్రం సింగరేణి భవన్‌లో సంస్థ ఛైర్మన్&ఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతిను కలిసిన మంత్రిత్వశాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ సచివ్ కుమార్ ఈమేరకు విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా సిబిఎం వనరుల అభివృద్ధికి పలు రాష్ట్రాల్లో బ్లాక్‌లను గుర్తించామని,అందులో ప్రాణహిత గోదావరి లోయ ప్రాంతం కూడా ఉందని ఆయన తెలిపారు.వీటి అన్వేషణకు త్వరలో వేలం జరగనున్నట్లు వివరించారు. సింగరేణి ప్రాంతంలో మూడు ప్రధాన బ్లాక్‌లు గుర్తించినట్లు వెల్లడించారు. మంచిర్యాల,పెద్దపల్లి, కొమరంభీం జిల్లాలు కలిపి ఒక బ్లాక్5బిలియన్ క్యూబిక్ మీటర్లు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా2బిలియన్ క్యూబిక్ మీటర్లు. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలు కలిపి12 బిలియన్ క్యూబిక్ మీటర్లు.ఈ మూడు బ్లాక్‌లలో కలిపి దాదాపు19 బిలియన్ క్యూబిక్ మీటర్ల మిథేన్ వనరులు లభ్యమని ప్రాథమిక అంచనాలు సూచిస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.వికసిత్ భారత్20 47లక్ష్యాల్లో భాగంగా చమురు,ఇంధన రంగాల్లో స్వయం సమృద్ధి సాధించేందుకు ఇది కీలక నిర్ణయమని కేంద్ర ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదనపై సమగ్రంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి తెలిపారు.ఈ సమావేశంలో పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మారుతి ఈ విటారా కారును లాంచ్ చేసిన ఎంపి ఈటెల రాజేందర్







**మేడ్చల్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** మారుతి సుజుకి నెక్సా వారు అందుబాటులోకి తెచ్చిన ఎలక్ట్రికల్ విటారా కారును వారి చార్జింగ్ పాయింట్లలో సంవత్సరం పాటు ఉచితంగా కారు కొనుగోలు చేసిన కస్టమర్లు చార్జ్ చేసుకునేలా వీలు కల్పించడం మంచి నిర్ణయం అని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి జాతీయ రహదారి పక్కన ఉన్నటువంటి మారుతి సుజుకి నేక్స షోరూంలో శుక్రవారం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని దీప ప్రజ్వలన చేసిన అనంతరం ఈవిటారా కార్ ను ప్రారంభించారు .అనంతరం షోరూం యాజమాన్యం ఎంపీ ఈటెలను శాలువతో సత్కరి ంచారు. కార్ యొక్క ఫీచర్స్ ను ఆటో ఫిన్ లిమి టెడ్ డీలర్షిప్ ఎండి వరుణ్ జైన్ ఎంపీ ఈటలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆటో ఫిన్ లిమిటెడ్ డీలర్స్ ఎండీ వరుణ్ జైన్,సీఈఓ హరిరామ్ సింగ్,మేనేజర్ జీకే రోశయ్య,బిజెపి నాయకులు గౌరారం జగన్ గౌడ్, మేడ్చల్ సర్కిల్ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్,మహిళా భాగం నాయకురాలు హేమలత రెడ్డి, రాజు నాయక్, రాజేష్,మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ,కృష్ణగౌడ్, శాంతన్ గుప్తా,మహేష్,ప్రేమ్ దాస్, వంశీ విజయ్, శ్రీనివాస్ ,హరిబాబు, రాఘవరెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల వేతనాలు ఎక్కువ అనే వాక్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం..

ఎస్టిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం



**వెల్దుర్తి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** విద్యాకమిషన్ ఇచ్చిన రిపోర్టులో వేతన కమిషన్ సిఫారసు మేరకు అందరూ ఉద్యోగుల మాదిరిగానే ఉపాధ్యాయులకు వేతనాలు అందిస్తున్నారని కానీ ఉపాధ్యాయులకు ఎక్కువ అని వాక్యాన్ని ఎస్ జిటియు తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్టిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం అన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఇతర దేశాల మాదిరిగానే ప్రాథమిక స్థాయిలో బోధించే ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలు ఉండాలి,ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఆదర్శపాఠశాల తరగతికి ఒక గది మరియు ఐదుగురు ఉపాధ్యాయులు ఒక ప్రధానోపాధ్యాయుడు సహపాఠ్యాంశాలకు శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు ఉండాలని,ప్రాథమిక స్థాయిలో నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించాలి.గౌరవ విద్య కమిషన్ రాష్ట్ర ప్రభుత్వంకు అందించిన రిపోర్టులో ఉపాధ్యాయులకు వేతనాలు మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రతి ఐదు సంవత్సరాలకు మరియు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఎక్కువగా ఉన్నాయి. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించే వ్యక్తులని భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత వారి భుజాలపై ఉంటుందని ,అలాంటి మహత్తర సేవ చేస్తున్న ఉపాధ్యాయుల జీతాలను ఎక్కువగా పేర్కొనడం వారి కృషిని,తక్కువ చేసి చూపించే ప్రయత్నం అవుతుందని అన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల జీతాలను అత్యధికంగా పేర్కొంటూ రిపోర్టులో పెట్టడం సముచితం కాదని అన్నారు.

## ముగ్గురు మంత్రులపై నిందారోపణ చేయటం సరైంది కాదు

– కల్లూరు మున్సిపాల్ చైర్మన్ డి.మోహన్ నాయక్

సైబర్ నేరగాళ్లను పోషించేది ఎవరో మాకు తెలుసు,

న్యూ తొలివెలుగు రఘుపై కల్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు





**ఖమ్మం,ఫిబ్రవరి27(సూర్యరేఖ) :** ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పథంలో నడిపించిన నాయకులు పుట్టారు తప్ప పేద ప్రజల భూములు లాక్కొని సంపాదనే ధ్యేయంగా భావించే నాయకులు కాదు,ఏ పార్టీలో ఉన్నా మచ్చలేని నాయకులు తుమ్మల నాగేశ్వరరావు,బట్టి విక్రమార్క,రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి,ముఖ్యమంత్రి గురించి మాట్లాడడం క్షమించరాని నేరమని కల్లూరు మున్సిపాల్ చైర్మన్ డి.మోహన్ నాయక్ అన్నారు.పత్రికల వారికి ఇచ్చే స్వేచ్ఛ ఇందుకేనా..?ఖమ్మం జిల్లాలో పేదల భూములు లాక్కున్నారంటూ గగ్గోలు పెడుతున్న ప్రతిపక్ష నాయకులు కొద్దిగా ఆలోచించి మాట్లాడాలన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన భూములు కోర్టు తీర్పు కనుగుణంగా జరుగుతున్న దాన్ని అడ్డగోలుగా మాట్లాడడం,ప్రతీదీ రాజకీయ కోణంలో ఆలోచించి విమర్శించడం ప్రజల్ని తప్పుదోవ పట్టించడం బిఆర్ఎస్ వారికి అలవాటుగా మారిందన్నారు.

**సైబర్ నేరగాళ్లని పెంచి పోషించింది ఎవరు**

ఈ భూములు ఎవరివి? మీ ప్రభుత్వంలో ఎందుకు ఆ తీర్పుని ఎందుకు విశ్వసించడం లేదు,రాజకీయం ఎందుకు చేస్తున్నారు?సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఎవరు పెంచి పోషించారు?ఇది ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది.ఇందులో మట్టా దయానంద్ పాత్ర ఎంతవరకు ఉంది?ఇన్ని ఘోరాలు చేసిన వారు ఏ పార్టీలో ఉన్నారు! ఇవి అన్నీ తెలుసుకుని పత్రికల వారు బాధ్యతగా వ్యవహరించాలి తప్ప పత్రికా స్వేచ్ఛని దుర్వినియోగం చేయకూడదు,దయచేసి అర్థం చేసుకోవాలన్నారు .ప్రజలకు సేవ చేసే నాయకుల్ని ఎలాంటి మచ్చలేని ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ అభివృద్ధి ప్రదాత తుమ్మల అని విమర్శించడం క్షమించరాని నేరమన్నారు.క్రింద వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో స్థానిక కాంగ్రెస్ నాయకులు కేసు పెట్టామని ఇప్పటికైనా వారిలో మార్పు రావాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తాం..





మాట ఇచ్చాం..బస్సు తెచ్చాం..
ప్రజలు సద్వినియోగించుకోవాలి..
రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,
తోకల శ్రీనివాస్‌రెడ్డి

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** ప్రజలకు ఇచ్చిన మాటను కట్టుబడి పని చేస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాజేం ద్రనగర్ మండలంలోని నానాజీపూర్ గ్రామ ప్రజలు బస్సు సదుపాయం లేక ఇబ్బందులు పడుతుండటంతో సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి తరపున మాట ఇచ్చ నిలబెట్టుకున్నామని తెలిపారు.సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరపున సర్వీస్ కోసం చర్యలు తీసుకున్నామన్నారు ప్రచారంలో గెలిచినా, ఓడినా గ్రామానికి బస్సు సర్వీసు తెప్పిస్తానని మాట ఇచ్చామని అన్నారు .ఆర్టీసీ ఉన్నత అధి కారులతో పలుమార్లు చర్చించి బస్సు సర్వీసు ప్రారంభానికి సిద్ధమైందన్నారు. బస్సు సర్వీస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సర్పంచ్ అభ్యర్థి స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి బస్సు సర్వీస్ ప్రారంభించారు. ఎన్నో రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు, విద్యార్థులు, యువకులు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారం కూడా ఎంతగానో ఉందని,వారికి మన అందరి తరుపున కృతజ్ఞతలు తెలిపారు .గ్రామాలలో అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్ రాజు,ఉపసర్పంచ్ విజయ్ కుమార్, వంగ మహేందర్ రెడ్డి,మునుగుల రాజి రెడ్డి, వార్డు సభ్యులు మున్నూరు సిద్దులు, మైలారం రాధికా-శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి,సిద్దేశ్వర్ గౌడ్, సంతోష్ కుమార్,వెంకటేష్ గౌడ్,మైలారం దర్శన్, మైలారం కృష్ణ,శ్రీనివాస్ గౌడ్,స్థానిక యువకులు, బస్తీవాసులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

# రియల్ స్టోరీ... (యదార్థ సంఘటన )

యాచకుడే కానీ...మనసున్న మహారాజు!

**ఖమ్మం,ఫిబ్రవరి27(సూర్యరేఖ) :** సత్తుపల్లి నగరం ఇంకా నిద్ర మత్తులో ఉండగానే..ఆ వీధుల్లో ఒక నిశ్శబ్ద అడుగు సవ్వడి వినిపిస్తుంది.చిరిగిన చొక్కా,భుజాన నీలిరంగు సంచి,కాళ్లకు చెప్పులు లేవు..నోటి నుండి మాట రాదు.కానీ,ఆ కళ్లకు మాత్రం ఎదుటివారి కష్టం కనిపిస్తుంది.అతను లోకానికి ఒక సామాన్య యాచకుడు..కానీ గుణంలో మాత్రం ఒక గొప్ప మహారాజు!మరణ వార్తే అతని పిలుపు.. ప్రతి రోజూ ఉదయాన్నే ఒక దినపత్రిక కొంటాడు.అక్షరాలు పూర్తిగా చదవడం రాకపోయినా,ఎవరినైనా అడిగి ఎక్కడ 'మరణ వార్త' ఉందో తెలుసుకుంటాడు.ఒక్కసారి ఎవరైనా చనిపోయారని తెలిస్తే..అతని ప్రయాణం మొదలవుతుంది.తాను రోజంతా యాచించి కూడబెట్టిన ఆ చిల్లర నాణేలతో ఒక పూలదండ కొంటాడు. ఎవరూ పిలవాల్సిన అవసరం లేదు. ఎవరూ దారి చూపాల్సిన పని లేదు.చివరికి బంధువులు కూడా చేరకముందే..ఆ పార్థివ దేహం దగ్గర అతను ప్రత్యక్షమవుతాడు.నిశ్శబ్దంగా వెళ్లి,ఆ మృతదేహానికి పూలమాల వేసి,తలవంచి నమస్కరిస్తాడు.సంబంధం లేని మనిషి,అసలు పరిచయమే లేని ప్రాణం..కానీ ఆ మౌన జీవి కళ్లలో కనిపించే ఆవేదన అంతుచిక్కనిది.ఇది అతని అలవాటు కాదు..మనిషి పట్ల అతనికున్న అత్యున్నతమైన గౌరవం.జీవితం ఎంత సరళం! రోజంతా గడిచాక సత్తుపల్లి హెచ్ పి బంక్ పక్కన ఉన్న హోటల్ దగ్గర అతను కనిపిస్తాడు.అక్కడ పడి ఉన్న టీ గ్లాసులను ఏరి యజమానికి ఇస్తాడు.బదులుగా అతను ఆశించేది కేవలం ఒక కప్పు టీ మాత్రమే! అడగడం అతని జీవనా ధారం..కానీ ఇతరుల కోసం ఇవ్వడం అతని స్వభావం. సమాజానికి ఒక ప్రశ్న.. కోట్లు సంపాదించే మనం,పక్కవాడికి కష్టం వస్తే పలకరించడానికి కూడా సమయం లేదంటాం.కానీ ఏమీ లేని ఆ యాచకుడు,మనిషి చివరి ప్రయాణంలో తోడుగా నిలబడటమే తన ధర్మంగా భావిస్తున్నాడు.స్థాయి కాదు..మనిషి మనసే అతన్ని మహారాజుని చేస్తుంది."సత్తుపల్లి వీధుల్లో తిరిగే ఆ మౌన సందేశం మనకు ఒకటే చెబుతోంది: ధనం ఉన్నవాడు గొప్పవాడు



కాదు..దానం చేసే గుణం ఉన్నవాడే నిజమైన మహానుభావుడు.రూపం తాత్కాలికం..కానీ నీ మంచితనం మాత్రమే శాశ్వతం.

# సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుపై బైటయించి నిరసన తెలిపిన అల్గోల్ గ్రామ ప్రజలు

**అందోల్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం అల్గోల్ గ్రామ రోడ్డు బాగాలేక సంవత్సరాలు గడుస్తున్న అధికారులు, రాజకీయ నాయకులు పట్టించుకోక పోవటంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అల్గోల్ పొట్టిపల్లి,ఎల్గొయి వరకు జహీరాబాద్ నుండి రోడ్డు మొత్తం నరక ప్రయంగా మారి తరచూ ప్రమాదలకు వాహనదారులు గురికావటంతో వర్షం పడితే ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అల్గోల్ సర్పంచ్ చల్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అల్గోల్,పొట్టి పల్లి ఎల్గొయి, గ్రామస్తుల కలిసి భారీ ఎత్తున ప్రజలు పాల్గొని రోడ్డుపై బైతాయించి నిరసన తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ లో సంప్రదించగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇవ్వటంతో ధర్నా విరమించారు.త్వరలో రోడ్డు పనులు మొదలు పెట్టకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతమని జిల్లా పాలనా అధికారి దృష్టికి తీసుకెళ్తామని అల్గోల్ సర్పంచ్ చల్ల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా యస్ సి సెల్ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గౌతమ్ రెడ్డి,మాజీఎంపీటీసీ చంద్రయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాహేర్ అలీ, మున్నూరు ప్రభాకర్,ఊరడి నగేష్,వార్డు సభ్యులు అలోక్ కుమార్,యువనాయకుడు అలిగిస్వామి




దాస్ అల్గోల్ గ్రామ ప్రజలు పొట్టిపల్లి ఎల్గొయి ప్రజలు,పాల్గొన్నారు

# కాటేదాన్ లో శ్రీశ్యామ్ మిత్ర మండల్ నిషాన్ యాత్ర





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)**ఆరాందేవ్ బాబా కృపాకటాక్షాలు ప్రజలందరికీ ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంఛార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ లో నిర్వహించిన శ్రీశ్యామ్ మిత్ర మండల్ నిషాన్ యాత్ర కాటేదాన్ నుంచి శివరాంపల్లి రాందేవ్ బాబా దేవాలయం వరకు పాదయాత్రతో చేరింది. యాత్ర కార్యక్రమం ముఖ్య అతిథిగా శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పూజ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా కాటేదాన్ కార్యాలయంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు.ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మండల కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, దత్తు, సీనియర్ నాయకులు రాహుల్,భాస్కర్,మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడికె జనార్ధన్, నర్సిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామారావు, రమేష్ రెడ్డి,కిరణ్, శ్యామ్,పోపట్న్ శేఖర్ ,రాంబాబు,రమేష్,దీపక్ అగర్వాల్, సచిన్,శంకర్ రెడ్డి,స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి సీఎస్ఆర్ సేవలకు గుర్తింపుగా'బీకన్ ఆఫ్ హోప్'అవార్డు




**మందమర్రి,జనవరి29(సూర్యరేఖ)** సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా విశిష్టమైన సేవలు అందిస్తున్న సింగరేణి సంస్థకు మరో గౌరవం లభించింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ కార్యక్రమాలు నిర్వహించినందుకు గుర్తింపుగా బీకన్ ఆఫ్ హోప్ అవార్డును అందుకుంది.భద్రాచలంలో శుక్రవారం జరిగిన సీఎస్ఆర్ సమిట్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ఈఅవార్డు ప్రదానం జరిగింది.కలెక్టర్ నుండి ఈపురస్కారాన్ని సింగరేణి సంస్థ వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ జనరల్ మేనేజర్ జి. వెంకట కిరణ్ కుమార్,సీఎస్ఆర్ అధికారి గట్టు స్వామి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సింగరేణి సంస్థ జిల్లా అభివృద్ధి పట్ల చూపిస్తున్న కట్టుబాటును ప్రశంసించారు.గత ఐదేళ్లలో సింగరేణి సంస్థ రూ.15కోట్లకు పైగా సీఎస్ఆర్ నిధులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజోపయోగ కార్యక్రమాల కోసం ఖర్చు చేసినట్లు అధికారులు వెల్లడించారు.పాఠశాల భవనాలు,రోడ్లు,డ్రైనేజీలు, గిరిజన గ్రామాల అభివృద్ధి వంటి కీలక రంగాల్లో ఎన్నో పనులను అమలు చేసినందుకు ఈ అవార్డు లభించినట్లు తెలిపారు.అదేవిధంగా విద్య,వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనలో కూడా సీఎస్ఆర్ నిధుల ద్వారా సింగరేణి ప్రతి జిల్లాలోనూ సేవలందిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ గుర్తింపు సంస్థ చేపడుతున్న సామాజిక కార్యక్రమాలకు ఉన్న ప్రజాదరణను మరోసారి చాటిచెప్పింది.

## గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కూర్చుని సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతున్న

సర్పంచ్ భర్తపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..
ఉప సర్పంచ్ సత్య గౌడ్



**చేగుంట,ఫిబ్రవరి 27(సూర్యరేఖ)** గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కూర్చుని సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతున్న గ్రామ సర్పంచ్ భర్త కొండి స్వామిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చేగుంట మండల ఎంపీడీవో, ఎంపీఓలకు పోలంపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు గ్రామ సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టిన రాజ్యలక్ష్మి అధికారిక కార్యక్రమాలలో పాల్గొనకుండా రాజ్యలక్ష్మి భర్త కొండి స్వామి ప్రతి కార్యక్రమంలో రాజ్యలక్ష్మి భర్త పాల్గొంటూ తన ఇష్టానుసారంగా తీర్మానాలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో ఉన్న టాయిలెట్లను పునరుద్ధరించకుండా పాత వాటిని కూల్చివేసి గ్రామ పంచాయతీ నిధులను పక్కదోవ పట్టించడానికి కంకణం కట్టుకున్న సర్పంచ్ భర్తపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధి కారులకు పాలకవర్గ సభ్యులు ఫిర్యాదు చేయడం విశేషం.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటూ ఒంటెద్దు పోకడలతో ముందుకెళ్తున్న గ్రామ సర్పంచ్ భర్తపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యగౌడ్,వార్డు సభ్యులు చౌడం స్వప్న, యాట మౌనిక, మైలారం రాజు,గరిగ మంజుల,కొండి కలమ్మ,శేఖర్ గౌడ్ లో పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం..



**మాసాయిపేట, ఫిబ్రవరి 27(సూర్యరేఖ)** మాసాయిపేట మండలం జడ్.పి .హెచ్.ఎస్ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్స వం జరుపుకు న్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించారు.విద్యార్థులు బోధించే టప్పుడు ఉపాధ్యాయుల కష్టం విలువ తెలుసుకున్నామని ఈ అనుభవం మాకు గొప్ప అనుభూతిని ఇచ్చిందని తెలిపారు.పాఠశాల ఉపాధ్యా యులు మాట్లాడుతూ... ఇది మొదటి మేటుని ఇక్కడి నుండి విద్యార్థి జీవితం ప్రారంభమవుతుందని,ఎక్కడైనా క్రమశిక్షణ అవసరమని క్రమ శిక్షణ కఠినమైన సాధన విద్యార్థిని ఉన్నత స్థాయిలో నిలబెడుతుందని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు వివిధ పాత్రలలో తమ ప్రతిభ కనబరిచారు.కలెక్టర్ హారిక,ఎమ్మార్వో ఇందు, డిఇఓకృతిక, ఎంఈఓ అఖిల్,హెచ్ఎం భార్గవి,పీటి అక్షిత, ఉపాధ్యాయు లుగా కీర్తన,సాయి ప్రియ,సాయి, దివ్య, రోహిత్,వినయ్, శివ,సాయి, మరియు పూజ ఉపాధ్యాయులగా వ్యవహరించారు స్కూల్ ఉపాధ్యా యులు అబ్జర్వేషన్ లో ఈ కార్యక్రమం జరిగింది ఎంఈఓ మధుసూదన్ రావు,హెచ్ఎం, రంగారెడ్డి హరి రంజన్ శర్మ,ధర్మపురి ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు





జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల,ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల,తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల-కళాశాల (బాలికలు) లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి ఇంటర్మీడియట్ పరీక్షల తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, సరైన వెలుతురు,మూత్రశాలలు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు.మార్చి16వ తేదీ వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,ఇందు కొరకు జిల్లాలో 23పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372మంది,ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227మంది,ఒకేషనల్ 830మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు.పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధితశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని,పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని,పరీక్ష సమయంలో 163 బి.ఎన్.ఎస్.ఎస్.సెక్షన్ అమలు చేయాలని,పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి.అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని,విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని,ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని ,ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు.అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కాసిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక అధికారి సరితతో కలిసి అదనపు తరగతి గదులు, భోజన శాల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వంటశాలను సందర్శించి నిత్యవసర సామాగ్రి నిల్వలు, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలిం చారు. వంట సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని,విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.9వ తరగతి విద్యార్థుల కు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమ య్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతి లో వెనుకబ డిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారులు తదితరు లు పాల్గొన్నారు.

# నేను డాక్టర్ జివి

**ఖమ్మం,ఫిబ్రవరి27**

రిహాబ్ బుద్ధ,ఖమ్మం ఇది కేవలం ఒక రిహాబిలిటేషన్ సెంటర్ కాదు.. ఇది మనసును మార్చే స్థలం..జీవితం మళ్లీ పుట్టే స్థలం...

**ఒక రోజు రాత్రి..**

శ్రీరక్ష హాస్పిటల్‌కి ఒక రోగిని అత్యవసర పరిస్థితిలో తీసుకొచ్చారు.అతను ఆల్కహాలిక్ లివర్ డిసీజ్‌తో చాలా తీవ్రమైన స్థితిలో ఉన్నాడు. శరీరం బలహీనంగా..కళ్ళలో నిస్సహాయత.. కుటుంబ సభ్యుల ముఖాల్లో భయం..ఆయన భార్య చేతులు పట్టుకొని అడిగింది..“డాక్టర్ గారు..మా పిల్లల తండ్రిని కాపాడండి.మళ్లీ తాగితే ఏమవుతుంది.?”నేను నిజం చెప్పాల్సి వచ్చింది.. “ఇంకోసారి మద్యం తాగితే..ఆయన ప్రాణాలకు ప్రమాదం.”అది విన్న కుటుంబం కంగారుపడింది. “డాక్టర్ గారు,శరీరం బాగుపడినా..అలవాటు మళ్లీ వస్తే.?”అది కేవలం లివర్ సమస్య కాదు.. అది ఆలోచనల సమస్య. .అది మనసు బలహీనత.శ్రీరక్ష హాస్పిటల్‌లో తాము




వైద్యపరంగా ఆయనను స్థిరపరిచాం. .ప్రాణాలు నిలిపాం..కానీ జీవితం మార్చేది ఇంకో దశ.. అందుకే ఆయనను రిహాబ్ బుద్ధకి పంపాం.. రిహాబ్ బుద్ధలోడమేము మందులు మాత్రమే ఇవ్వం.మేము మనసును నయం చేస్తాం..ధ్యానం ఉంది..యోగ ఉంది..కౌన్సిలింగ్ ఉంది .సహనంతో మాట్లాడే సిబ్బంది ఉన్నారు.ప్రీతి ఉంది.ఆత్మీయత ఉంది..

**మెల్లగా..అతని కళ్ళలో వెలుగు తిరిగి వచ్చింది..**

శరీరం బలపడింది..కానీ ముఖ్యంగా అతని మనసు మారింది.ఒక రోజు ఉదయం ధ్యానం తర్వాత ఆయన నన్ను చూసి అన్నాడు. “డాక్టర్ గారు..ఇక్కడ ఏదో దైవికమైన శక్తి ఉంది.ఇది కేవలం రిహాబ్ కాదు.ఇక్కడికి వచ్చినప్పుడు నేను రోగిని..ఇప్పుడు నేను కొత్త మనిషిని..ఇక నేను ఎప్పటికీ తాగను..నా పిల్లల కోసం..నా కుటుంబం కోసం..నా జీవితం కోసం..నేను రిహాబ్ బుద్ధని ప్రేమిస్తున్నాను.”ఆ మాటలు విన్నప్పుడు..డాక్టర్‌గా కాదు..ఒక మనిషిగా నా కళ్ళలో నీళ్లు వచ్చాయి..రిహాబ్ బుద్ధ ఒక భవనం కాదు..ఇది ఒక భావన..ఇది ఒక మార్పు..ఇది ఒక పునర్జన్మ.. ఇక్కడ శరీరం మాత్రమే కాదు ..మనసు కూడా స్వస్థత పొందుతుంది..అలవాటు మిమ్మల్ని బానిస చేస్తుంది..కానీ సరికొత్త ఆలోచన మిమ్మల్ని విముక్తి చేస్తుంది..రిహాబ్ బుద్ధ జీవితాన్ని మార్చే దైవిక ప్రయాణం..“తాగుడు మానితేనే జీవితం నిలుస్తుంది..మనసు మారితేనే కుటుంబం నిలుస్తుంది.”

# రోడ్డు ప్రమాదాల తగ్గుదలలో డ్రైవర్ల పాత్ర కీలకం..

సీపీ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం ద్వారా,డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.రామగుండం కమీషనరేట్ పరిధిలో జరుగుతున్న ‘అరైవ్‌అలైవ్’ రెండో విడత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దపల్లి,మంచిర్యాల జోన్‌లలో డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు.సీపీ ఆదేశాల మేరకు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు ఆధ్వర్యంలో ఆటో,వ్యాన్,టాక్సీ, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు చేసి,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు.కొంతమంది డ్రైవర్లకు కలర్ బ్లైండ్ సమస్యలు,వయోభారం వల్ల చూపు మందగించడం వంటి పరిస్థితులు ఉండొచ్చని, ఇలాంటి వారు కంటి పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి అని సూచించారు.డ్రైవర్ల కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా ప్రయాణం చేయగలరని వివరించారు.అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు,అవసరమైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.డ్రైవర్ల కోసం అధికారులు ముఖ్య సూచనలు చేశారు.వాహనం నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని ,ట్రాఫిక్ సిగ్నల్స్,రోడ్ సైన్లను గౌరవించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని,కారులో సీట్‌బెల్ట్, ద్విచక్రవాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపరాదని, లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలని,బ్రేకులు, లైట్లు,టైర్లు




వంటి వాహన భాగాలను తరచూ తనిఖీ చేయాలని సూచించారు.ఈ శిబిరాల ద్వారా ఇప్పటి వరకు సుమారు 300మంది డ్రైవర్లు ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారని అధికారులు తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి ప్రమాదరహిత సమాజ నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఎల్ సి నిర్లక్ష్యం..గిరిజన యువకుడి ప్రాణాలతో ఆట.!




**రామాయంపేట,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** కరెంటు షాకుతో ఒక గిరిజన యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.సమాచారం అందుకొని వందలాది మంది గిరిజనులు శుక్రవారం రాత్రి స్థానిక విద్యుత్ సబస్టేషన్ను ముట్టడించి అధికారులను దుషించారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.కొందరు విద్యుత్ సిబ్బంది అధికారులకు సమాచారం లేకుండానే సాయంత్రం ఎల్సీ తీసుకొని నిజాంపేట మండలం జడ్చెరువు తండాకు చెందిన బాబూనాయక్ను స్థంబం ఎక్కించారు.స్థంబం పైకి ఎక్కిన బాబూ నాయక్ కరెంటు షాకుతో తీవ్రగాయాలకు లోనై కింద పడిపోయాడు.దీంతో అధికారులు,ఇతర సిబ్బంది అతన్ని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అతని పరిస్థితి విషమంగా ఉండగా,వెంటనే అతన్ని హైదరాబాద్ తరలించారు.సమాచారం అందుకొని వందలాది మంది గిరిజనులు తండానుంచి స్థానిక సబ్స్టేషన్కు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు.అదే సమయంలో వచ్చిన ఏడీఈ ఆదయ్య,ఏఈ తిరుపతిరెడ్డి అక్కడికి వారిని దూషించారు. ఎస్ఐ బాల్రాజు వారిని సముదాయించారు.బాధ్యులను సస్పెండ్ చేసి వారిపై కేసులు నమోదు చేసే వరకు ఊరుకోమని వారు హెచ్చరించారు.ఎల్సీ తీసుకున్న విషయం తమకు తెలియదని,ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని ఏడీఈ పేర్కొన్నారు.

## హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

దివంగత నేత ఆర్. పోచయ్య కుమారుల చేరిక..




**రామాయంపేట,ఫిబ్రవరి 27(సూర్యరేఖ)**కాంగ్రెస్,బీజేపీ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతోంది.శుక్రవారం సిద్ధిపేటలోని మాజీ మంత్రి హరీష్ రావు క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రామాయంపేటకు చెందిన పలువురు నేతలు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి హరీష్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

**దివంగత నేత ఆర్.పోచయ్య కుమారుల చేరిక..**

ఈ చేరికల్లో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, దివంగత ఆర్.పోచయ్య కుమారులు రొయ్యల నవీన్,రొయ్యల మధుకర్ ఉండటం గమనార్హం. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన కుటుంబం నుంచి వీరు బీఆర్ఎస్‌లో చేరడం స్థానికంగా చర్చనీయాంశమైంది.వీరితో పాటు రాచూరి శ్రీను, మధునాల శ్రీకాంత్,ఎల్డీ అరుణ్ కుమార్,రొయ్యల శివ,వంశీ,శ్యామ్ తదితరులు బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.

**కాంగ్రెస్ వైఫల్యాలే మాకు బలం: హరీష్ రావు**

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ...ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గమనిస్తున్న ప్రజలు,తిరిగి బీఆర్ఎస్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయం అన్నారు.పార్టీలో చేరిన కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా ఉండి ప్రజల సమస్యలపై, ప్రజల పక్షాన పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డు కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉమామహేశ్వర్, హస్నుద్దిన్, పోల్కం నాగార్జున, పోచమ్మల అశోక్, శ్రీకాంత్ సాగర్,పాతూరి సాయి, బసన్నపల్లి శ్రీనివాస్,జొన్నల బాలు మద్దూరి బాను, కోడపర్తి నిరంజన్,అల్లాడి వెంకటి,రెవెల్లి వినయ్ తో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిల్డర్ల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కృషి..







**జల్ పల్లి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** బిల్డర్ లు, కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బిల్డర్స్ డేను పురస్కరిం చుకుని మామిడిపల్లిలోని పద్మజ పామ్ గ్రోవ్స్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 4వ నేషనల్ మేనేజింగ్ కమిటీ,జనరల్ కౌన్సిల్ సమావేశాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...బిల్డర్ లు, కాంట్రాక్టర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పెండింగ్ బిల్లులు త్వరిత గతిన చెల్లించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నాన్యతా ప్రమానాలతో వంతెనలు,రహదారులు,భవనాలు నిర్మించాలని అన్నారు. రైజింగ్ తెలంగాణలో భాగస్వాములు కావాలన్నారు.బిల్డర్స్ డే వేడుకతో పాటు ఎగ్జిబిషన్ ను ఆయన తిలకించారు. నల్గొండ సెంటర్ హోస్ట్ చేసిన ఈ కార్యక్రమంలో బిల్డర్స్ అసోసియోషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు రాజేంద్ర సింగ్ కాంబో, ఐ.ఎఫ్.ఏ.డబ్ల్యు..పి.సి.ఏ బోర్డ్ మెంబర్ ఎస్.యన్. రెడ్డి,బి.ఎ.ఐ జాతీయ ఉపాధ్యక్షులు డి.వి.యన్ రెడ్డి, ఆర్గనైజిం గ్ కమిటీ చైర్మన్ ఎస్.క్రిష్ణారావు,బి.ఎ.ఐ మాజీ చైర్మన్ బి.సీనయ్య తదితరు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ జోన్ లో పారిశుద్ధ్యానికి ప్రత్యేక చర్యలు..



ఆకస్మిక తనిఖీలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ మంద మకరందు ఐఏఎస్





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** పారిశుద్ధ్యానికి రాజేంద్రనగర్ జోన్ పరిధిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జోనల్ కమిషన్ మంద మకరందు ఐఏఎస్ వెల్లడించారు.శుక్రవారం ఆయన బండ్లగూడ జాగీర్ హైదర్ షాకోట్ వార్డులో రాజేంద్రనగర్ సర్కిల్ కమిషనర్ సురేందర్ రెడ్డి,సాట్ డ్రైవర్లు,ఇతర సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానికంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నా మన్నారు.ఈ మేరకు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# పాతబస్తీలో చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఓవైసీ కాలేజీని మాత్రం హైడ్రా ఎందుకు కూల్చడం లేదు?

**రేవంతుద్దీన్, అక్బరుద్దీన్ ఇద్దరూ దోస్తులే..**

**బిజెపి రాష్ట్ర అద్యక్షులు రామచంద్ర రావు**



**హైదరాబాద్ :** ఎంపీ అర్వింద్ ధర్మపురి ఆధ్వర్యంలో డాక్టర్ అనూప్ గారు తమ అనుచర బృందంతో కలిసి పెద్దఎత్తున బిజెపిలో చేరారు. సామాజిక స్పృహతో సేవలందిస్తున్న వారిని పార్టీ రాష్ట్ర అద్యక్షులు రామచంద్ర రావు పార్టీలోకి హృదయపూర్వకంగా ఆహ్వానించారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మేధావులు, విద్యావంతులు బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారు. బిజెపి సిద్ధాంతం, దేశాభివృద్ధిపై మా దృష్టి పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందనడానికి ఇదే నిదర్శనం.ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలన, పారదర్శక పాలన, పనితీరుపై దేశవ్యాప్తంగా ప్రజలకు నమ్మకం పెరిగిందన్నారు.. అందుకే వరుసగా వివిధ రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అద్భుత విజయాలు సాధిస్తోంది. అదే సరళి ఇప్పుడు తెలంగాణలో కూడా మొదలైంది. ముఖ్యంగా యువత ఇతర పార్టీల నుంచి బిజెపిలో చేరుతోంది.యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరూ ముస్లింల వ్యతిరేకులు అంటూ అక్బరుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలు నాటకంలో భాగంగా చేసి చిల్లర రాజకీయ వ్యాఖ్యలే తప్ప మరొకటి కాదన్నారు..గతంలో ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి స్వయంగా "కాంగ్రెస్ ఈజ్ ముస్లిం, ముస్లిం ఈజ్ కాంగ్రెస్" అని బహిరంగంగా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింల పార్టీ అని కూడా ప్రకటించారు. ఇది వారి రాజకీయ దృక్పథాన్ని స్పష్టంగా చూపిస్తోంది.మజ్లిస్ పార్టీ కాంగ్రెస్‌తో అంటకాగుతోందన్న విషయం ప్రజలకు అర్థమవడంతో, ఆ భయంతోనే రేవంత్ రెడ్డి అక్బరుద్దీన్‌తో మాట్లాడి ఇలాంటి వ్యాఖ్యలు చేయించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. అక్బరుద్దీన్, రేవంత్ రెడ్డి ఇద్దరూ దోస్తులే. ఎప్పుడూ కలిసే ఉంటారు. బయట మాత్రం నాటకాలు ఆడుతూ, అక్బరుద్దీన్ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడినట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆయన కాంగ్రెస్‌కు గానీ, సీఎంకు గానీ నిజంగా వ్యతిరేకంగా మాట్లాడలేదు. ఇద్దరి మధ్య పక్కా అండర్‌స్టాండింగ్ ఉంది. అందుకే కాంగ్రెస్ పార్టీ మజ్లిస్‌కు కొమ్ముకాస్తోందని విమర్శించారు.కాంగ్రెస్-మజ్లిస్ పార్టీల మతపరమైన రాజకీయాలు ప్రజలకు ఇప్పుడు పూర్తిగా అర్థమయ్యాయి. ఈ కారణంగానే రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో తమకు నష్టం జరుగుతుందన్న భయంతో సీఎం రేవంత్ రెడ్డి అక్బరుద్దీన్ చేత ఈ వ్యాఖ్యలు చేయించారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్-కాంగ్రెస్-ఎంఐఎం పార్టీలు కలిసి బిజెపి గెలుపును అడ్డుకునే ప్రయత్నం చేశాయి. అదే వ్యూహంతో జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో భారతీయ జనతా పార్టీని గెలవనీయొద్దన్న ఉద్దేశంతోనే ఈ డ్రామా రాజకీయాలు చేస్తున్నాయి.రేవంత్ రెడ్డి చేతిలో గడ్డపార పట్టుకుని పేద ప్రజల ఇళ్లను కూల్చుతున్నారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో కూడా పేద ప్రజల ఇళ్లను కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ వెలుగుమట్లలో పేదల ఇళ్లను కూల్చారు. కానీ పాతబస్తీలో చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఓవైసీ కాలేజీని మాత్రం హైడ్రా ఎందుకు కూల్చడం లేదు? ఇది స్పష్టమైన వివక్ష.ఎంఐఎం-కాంగ్రెస్ పార్టీలు మాయమాటలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. రేవంతుద్దీన్, అక్బరుద్దీన్ ఇద్దరూ దోస్తులే. హైదరాబాద్ తెలంగాణ గుండెకాయ లాంటిది. ఆ నగరాన్ని కబ్జా పెట్టేందుకే ఈ రాజకీయ నాటకాలు. అందుకే హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** జిల్లాలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జాదవ్ ప్రకాష్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య,లతో కలిసి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈ.ఈ.లు, డి.ఈ.ఈ.,ఎ.ఈ.ఈ.లతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ... పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు.డిఎంఎఫ్ టి క్రింద చేపట్టిన మూత్రశాలలు, ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామపం చాయతీ కార్యాలయాల భవనాలు, అంగన్వాడి కేంద్ర భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పనులు పూర్తి అయిన వాటికి సంబంధించిన బిల్లులను సమర్పించాలని, ప్రధానమంత్రి జన్ మన్ క్రింద చేపట్టిన 5అంగన్వాడీ కేంద్ర భవనాల నిర్మాణ పనులను పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ మిషన్‌విజన్ పత్రం లోగో, కవర్ పేజీల ఆవిష్కరణ

**లోగో, కవర్ పేజీలు ఆవిష్కరించిన డా. కె. లక్ష్మణ్**

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు రూపొందించిన శ్రీ నరేంద్ర మోదీ మిషన్?విజన్ పత్రం త్రిభాషా మూడు సంపుటాల ప్రాజెక్ట్‌కు సంబంధించిన లోగో, కవర్ పేజీలు (ముఖచిత్రాలు)ను బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ ఆవిష్కరించారు.శుక్రవారం నాడు హైదరాబాద్ అశోక్ నగర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమం ప్రాజెక్ట్ ప్రగతిలో కీలక ఘట్టంగా నిలిచింది. ఈ సందర్భంగా డా. కె. లక్ష్మణ్ మాట్లాడుతూ సమకాలీన నాయకత్వం, పరిపాలనా మైలురాళ్లను పత్రరూపంలో సమగ్రంగా అందించే ఇలాంటి గ్రంథాలు అధ్యయన అవసరాలకు, ప్రజల్లో అవగాహన విస్తరణకు ఉపయోగకరంగా నిలుస్తాయని పేర్కొన్నారు.డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు రూపొందించిన ఈ త్రిభాషా ప్రచురణ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవన ప్రయాణం, నాయకత్వ మైలురాళ్లు, విధాన కార్యక్రమాలు, జాతీయ స్థాయి కృషిని సమగ్రంగా ప్రతిబింబించే మూడు సంపుటాల సూచిక గ్రంథంగా సిద్ధమవుతోంది. ఈ గ్రంథాల రచనా ప్రక్రియ గత ఐదు నెలలుగా నిరంతరంగా కొనసాగుతోంది.ఆవిష్కరించిన లోగో, కవర్ పేజీలు ప్రాజెక్ట్ పూర్తయ్యేంత వరకు అధికారిక రూపంగా వినియోగంలో ఉంటాయి. త్రిభాషా సంపుటాల కవర్ పేజీలు అన్ని అధికారిక అవసరాలు, సోషల్ మీడియా ప్రసారం కోసం వినియోగించబడతాయి.మార్చి నెల చివరి వారంలో న్యూఢిల్లీలో ఈ త్రిభాషా గ్రంథాల ఆవిష్కరణ నిర్వహించబడుతుంది. తెలుగు, ఆంగ్లం, హిందీ మూడు భాషల్లో ఈ గ్రంథాలు వెలువడనున్నాయి.

## ఇది ప్రభుత్వం కాదు.. రియల్ ఎస్టేట్ కంపెనీ.. :కేటీఆర్

**ఖమ్మం :** జిల్లాలోని భూదాన్ భూముల్లో ఇండ్లపైకి బుల్డోజర్లు పంపించి కూల్చివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వెయ్యి కోట్ల రూపాయలను గాంధీ కుటుంబానికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి ప్రామిస్ చేశాడని.. అందుకే పేదల ఇళ్లు కూల్చి, భూములు అమ్మి డబ్బులు రెడీ చేయాలని చూస్తున్నాడని ఆరోపించారు. పేదల ఇండ్లు కూలగొడుతూ.. హైదరాబాద్‌లో తన రెండో ప్యాలెస్ కట్టుకుంటున్నాడని విమర్శించారు.పేదల ఇండ్లు పెకిలించి వేస్తూ.. మరో పక్క తన కోటకు గోడలు కట్టడానికే కేవలం తొమ్మిది కోట్లు ఖర్చు చేస్తున్నాడని ముఖ్యమంత్రిపై కేటీఆర్ మండిపడ్డారు. భట్టి విక్రమార్క మూడో ఇంటిని కట్టుకుంటున్నాడని.. పొంగులేటి పదో కంపెనీ పెట్టి కమిషన్లు వెనకేసుకుంటున్నాని విమర్శించారు. పేదల జీవితాలను మాత్రం రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వం కాదు, రియల్ ఎస్టేట్ కంపెనీ.. వీళ్ళు మంత్రులు కాదు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు అని విమర్శించారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు కేంద్ర ప్రభుత్వం చికిత్స నిమిత్తం రూ. 1,50,000లు

**పెద్దపల్లి :** రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు కేంద్ర ప్రభుత్వం చికిత్స నిమిత్తం రూ. 1,50,000 వైద్య ఖర్చులతో పాటు బాధితుడిని ఆసుపత్రికి తీసుకువెళ్లిన వ్యక్తులకు 25వేల సహాయాన్ని అందిస్తుందని రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో లారీలు, స్కూల్ బస్సులు, ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన అవసరమైన వారికి అద్దాలను ఎసిపి పంపిణీ చేశారు. అంతేకాకుండా బిపి, షుగర్ పరీక్షలు చేసి అవసరమైన మందులను అందించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి ఆసుపత్రిలో అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేస్తామని పేర్కొన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. తద్వారా రోడ్డు ప్రమాదాలు నియంత్రణలోకి వస్తాయని తెలియజేశారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో వారం రోజులపాటు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకారం అందరూ హెల్మెట్ ధరించడంతో పాటు తద్వారా కుటుంబానికి ఆధారం అవుతారని చెప్పారు.

## రోడ్ సేఫ్టీ అవగాహనలో భాగంగా ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహణ

**ట్రాఫిక్ ఏసిపి యం. సుమన్ కుమార్**

**సిద్దిపేట :** రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ యస్. సాధన రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు, విపంచి ఆడిటోరియంలో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని ట్రాఫిక్ ఏసిపి యం.సుమన్ కుమార్, ఆధ్వర్యంలో ట్రైనీ ఐ.పి.ఎస్ అయేషా ప్రారంభించారు.ట్రాఫిక్ పోలీసు విభాగము ప్రత్యేక చొరవతో పోలీసు శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించ బడింది. ముఖ్యంగా హెవీ వెహికిల్స్ అయిన బస్సు, లారీ, ఆటో మరియు ఇతర గూడ్స్ వాహన డ్రైవర్ల కోసం ఏర్పాటు చేయబడింది.సిద్దిపేట జిల్లాలో నేషనల్ మరియు స్టేట్ హైవేలు ఉండటంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు.

## మోదీ, అమిత్‌షా కుట్ర

**న్యూఢిల్లీ:** ఢిల్లీ ప్రభుత్వ మాజీ ఎక్సైజ్ (లిక్కర్) విధానానికి సంబంధించిన స్కాంలో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా భారీ ఊరట లభించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు అవినీతి కేసులో సహా నిందితులందరినీ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆప్‌నేత కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాం కేసులో నిర్దోషిగా విడుదలైన తర్వాత, కేజ్రీవాల్ బీజేపీపై తన దాడిని ఎక్కుపెట్టారు. తనపై తప్పుడు కేసులు బనాయించి,తనను ఆమ్ ఆద్మీ పార్టీని అంతం చేయాలని ప్రధాని మోదీ, అమిత్ షా ద్వయం కుట్ర పన్నిందని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలకు స్పందిస్తూ, తనపై, తన పార్టీపై వచ్చిన అన్ని ఆరోపణలు నిరాధారమైనవని తేలిందని కేజ్రీవాల్ అన్నారు. ఈ కేసులో సీబీఐ ,ఈడీ ఛార్జ్ షీట్లు దాఖలు చేసినప్పటికీ, ప్రాసిక్యూట్ చేయడానికి తగిన ఆధారాలు ఉన్నాయా లేదా అనే దానిపై తుది నిర్ణయం కోర్టుదేనని స్పష్టం చేశారు. కేసును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, కేసును కొనసాగించ డానికి ఖచ్చితమైన ఆధారాలు లేవని కోర్టు తేల్చిందని కేజ్రీవాల్ అన్నారు. కేజ్రీవాల్‌కు క్లీన్ చిట్ రావడంతో అటు ఆప్ శ్రేణులు, ఇటు ఆయన భార్య సునీత ఆనందంలో మునిగి తేలారు. భర్తను ఆలింగనం చేసుకొని ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు.

## ఇరాన్‌తో ఉద్రిక్తతలు

ఇరాన్‌తో ఉద్రిక్తతల వేళ, ఇజ్రాయెల్‌ను వెంటనే వీడాలని అమెరికా రాయబారి మైక్ హకబీ అక్కడి ఎంబసీలోని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్, అమెరికా మధ్య గత కొన్నాళ్ళుగా ఉద్రిక్తతలు కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా రాయబారి ఈ ఆదేశాలు జారీ చేశారు. వెంటనే ఇజ్రాయెల్‌ను వీడి స్వదేశానికి వెళ్లాలని సూచించారు. సిబ్బంది అమెరికా వెళ్లడానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఇప్పటికిప్పుడు భయపడాల్సిందేమీ లేదని, కానీ ఇరాన్‌పై అమెరికా భీకర దాడికి ముందే ఇజ్రాయెల్‌ను వీడితే మంచిదని సూచించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఇరాన్‌పై దాడులకు దిగే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించారు. తమతో అణుఒప్పందం కుదుర్చుకోకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రంప్ హెచ్చరికలు చేసినప్పటికీ అణు ఒప్పంద చర్చలు అంత ఫలప్రదంగా ముందుకు సాగడం లేదు. ఈ క్రమంలో అమెరికా రాయబారి ఇజ్రాయెల్‌లోని తన ఎంబసీకి తాజాగా ఆదేశాలు జారీ చేశారు. అమెరికా తమపై దాడి చేస్తే ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ ఇప్పటికే పలుమార్లు అమెరికాకు స్పష్టం చేసింది. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలను నాశనం చేస్తామని ప్రకటించింది.

## కోల్‌కతాలో భారీ భూకంపం, వణికిపోయిన జనం



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ రాజధాని నగరం కోల్‌కతాలో శుక్రవారం మధ్యాహ్నం భారీ భూకంపం సంభవించింది. కోల్‌కతా, దాని పరిసర జిల్లాల్లో భూకంపాలు సంభవించాయి. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ (చీజూ) ప్రకారం, భూకంపం రిక్టర్ స్కేలుపై 5.5 తీవ్రతతో నమోదైంది. 10 కి.మీ లోతులో సంభవించిన ఈ భూకంపం నైరుతి బంగ్లాదేశ్‌లో కేంద్రంగా ఉంది. భారతదేశం-బంగ్లాదేశ్ సరిహద్దుకు సమీపంలోని పరిసర జిల్లాల్లో కూడా భూకంపం సంభవించింది. దీని తీవ్రతను రిక్టర్ స్కేల్‌పై 5.4గా గుర్తించారు. ఇది 35 కి.మీ (21.75 మైళ్ళు) లోతులో సంభవించిందని యూరోపియన్ మెడిటరేనియన్ సీస్మోలాజికల్ సెంటర్ (జుమీజ) తెలిపింది. కోల్‌కతా నగరం, పరిసర ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు ఈ ప్రకంపనలు కొనసాగాయి. ఎత్తైన నివాస సముదాయాలు, రద్దీగా ఉండే మార్కెట్‌లలో భూమి కంపించడంతో అందరూ ఆందోళనకు గురయ్యారు. తాజా సమాచారం దీని వలన ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టంగా జరగలేదు. స్థానికుల ప్రకారం ప్రకంపనల సమయంలో సీలింగ్ ఫ్యాన్లు ఊగడం, ఫర్నిచర్ కంపించడం, కిటికీలు కొట్టుకోవడం లాంటివి సంభవించాయి. బహుళ అంతస్తుల భవనాలలో దీని ప్రభావం ఎక్కువగా కనిపించింది. ఈ ఘటనకు సంబంధించిన సోషల్ మీడియాలో అనేక వీడియోలు వైరల్‌గా మారాయి.

## మద్యం పాలసీ కేసు విచారణపై స్పందించిన ఈడీ - హైకోర్టును ఆశ్రయించిన సీబీఐ

దిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన మనిలాండరింగ్ కేసు స్వతంత్రత కలిగిందని ఈడీ అధికారులు తెలిపారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసు నుంచి మాజీ సీఎం కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా సహా నిందితులందరికీ దిల్లీ కోర్టు ఊరట కలిగించిన నేపథ్యంలో ఈడీ ఈ వ్యాఖ్యలు చేసింది. తమ దర్యాప్తు కేవలం సీబీఐ కేసుపై ఆధారపడి లేదని పక్కా సాక్ష్యాధారాలతో విచారిస్తున్నామని ఈడీ అధికారులు తెలిపారు. దిల్లీ మద్యం పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, ఇతరులను నిర్దోషులుగా విడుదల చేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈడీ అధికారుల ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది. విజయ్ మదన్‌లాల్ కేసులో సుప్రీంకోర్టు 2022లో ఇచ్చిన తీర్పు మేరకు ప్రధాన కేసు కొట్టివేస్తే దానికి అనుబంధంగా ఉన్న మనీ లాండరింగ్ కేసు కూడా రద్దవుతుంది. అయితే, ఈడీ మాత్రం ప్రధాన కేసు ఫలితంతో సంబంధం లేకుండా మనీ లాండరింగ్‌ను ఒక స్వతంత్ర నేరంగా పరిగణించాలని కోరుతోంది. దిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించి, తమ ఛార్జిషీట్లలో సమర్పించిన ఆధారాలు విశ్వసనీయమని ఈడీ పేర్కొంది. సీబీఐ సమర్పించిన ఆధారాలకంటే తమ ఆధారాలు చాలా భిన్నమైనవని తెలిపింది. అక్రమంగా సంపాదించిన నిధులను ఎలా సేకరించారో, ఎలా వినియోగించారో వివరంగా ఛార్జిషీట్లలో వెల్లడించామని ఈడీ అధికారులు తెలిపారు. మరోవైపు, ట్రయల్ కోర్టు ఇంకా ఈడీ కేసు మేరిట్‌పై ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని అధికారులు స్పష్టం చేశారు. అవసరమైన సమయంలో తమ వాదనలు కోర్టులో వినిపిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా, మనీ లాండరింగ్ కేసును ప్రిడికేట్? నేరం నుంచి వేరుచేయాలా? లేదా విజయ్ మదన్‌లాల్ కేసులో నిర్వహించిన విధంగా కొనసాగించాలా? అనే అంశంపై కూడా సుప్రీంకోర్టు పరిశీలిస్తోందని తెలిపారు. దిల్లీలోని రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కె. కవిత సహా మొత్తం 23 మంది నిందితులను ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. ట్రయల్ కోర్టు తీర్పు వెలువడిన కొద్ది గంటల్లోనే సీబీఐ దీనిపై దిల్లీ హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసింది. దర్యాప్తులోని పలు కీలక అంశాలను రౌస్ అవెన్యూ కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని, కొన్ని ముఖ్యమైన సాక్ష్యాలను విస్మరించిందని సీబీఐ తన పిటిషన్‌లో పేర్కొంది. ట్రయల్ కోర్టు ఇచ్చిన డిశ్చార్జ్ ఉత్తర్వులపై స్టే విధించాలని సీబీఐ కోరింది.

**ఈ కేసులో మొత్తం 8 ఛార్జిషీట్లు దాఖలు**

ఇదిలా ఉండగా, ఈ కేసులో ఈడీ ఇప్పటివరకు మొత్తం ఎనిమిది ఛార్జిషీట్లు దాఖలు చేసింది. మొత్తం 40 సంస్థలను నిందితులుగా పేర్కొంది. కేజ్రీవాల్?, సిసోడియాలతో సహా 18 మందిని అరెస్ట్ చేసింది. ఈడీ తన ఛార్జిషీట్లలో కేజ్రీవాల్‌ను ఎక్సైజ్ కుంభకోణంలో 'కింగ్‌పిన్' పేర్కొంది. నాటి ప్రభుత్వంలోని దిల్లీ మంత్రులు, ఆప్ నాయకులు, ఇతరులతో కలిసి కుట్ర పన్నారని ఆరోపించింది. మరోవైపు, ఈ పరిణామాలపై స్పందించిన కేజ్రీవాల్, తనపై నమోదైన అవినీతి కేసు స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద రాజకీయ కుట్ర అని ఆరోపించారు. తమపై తప్పుడు ఆరోపణలు చేసి రాజకీయంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.

# దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు రావాలి



దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఆవిష్కరణలతో ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆయా పరిశ్రమలకు ఆర్థిక సంస్థలు ఆచరణాత్మక పరిష్కారాలతో అండగా నిలిచి మార్కెట్ నమ్మకాన్ని పెంచాలని సూచించారు. 'వికసిత్? భారత్' కోసం సాంకేతికత, సంస్కరణలు, ఆర్థికం అనే అంశంపై నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు.

ప్రభుత్వం, పరిశ్రమలు, విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే సంస్కరణలు ఫలితాలుగా మారుతాయని మోదీ పేర్కొన్నారు. కాగితంపై ఉన్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో విజయాలుగా సాకారం అవుతాయని వివరించారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిందని ప్రధాని తెలిపారు. 11 ఏళ్ల క్రితం కేవలం రూ. 2 లక్షల కోట్లుగా ఉన్న మూలధన పెట్టుబడులు, 2026-27 బడ్జెట్‌లో రూ. 12 లక్షల కోట్లకుపైగా పెరిగాయని వివరించారు. ఈ భారీ కేటాయింపులు ప్రైవేట్ రంగానికి ఒక సంకేతమని పేర్కొన్నారు. మరోవైపు, బడ్జెట్‌లోని విషయాలపై మరింత చర్చ జరిపేకంటే దాని తక్షణ అమలుపై దృష్టి పెట్టాలని ప్రధాని మోదీ వాటాదారులను కోరారు.

"బడ్జెట్ గురించి చర్చించడం దీని ఉద్దేశం కాదు. వీలైనంత త్వరగా బడ్జెట్‌ను అమలు చేయడం, అది సులభమైన మార్గంలో చేయడం దీని ఉద్దేశం. వాటాదారులందరూ దీని నుంచి ప్రయోజనం పొందాలి. బడ్జెట్‌ను కేవలం స్వల్పకాలిక వ్యాపార పత్రంగా చూడకూడదు. అది ఒక విధానపరమైన మార్గదర్శి. బడ్జెట్ ప్రభావాన్ని పటిష్టమైన, వాస్తవిక పారామితులపై అంచనా వేయాలి. ఇలాంటి విధానాలు మౌలిక సదుపాయాలను విస్తరించాలి. రుణ లభ్యతను మరింత సరళతరం చేయాలి. సులభతర వాణిజ్యాన్ని పెంచాలి. పాలనలో పారదర్శకత పెరగాలి. ప్రజల జీవనం మరింత సులభతరం కావాలి. బడ్జెట్‌లో ఇందుకు సంబంధించిన నిర్ణయాలు మాత్రమే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. అత్యంత గొప్ప విషయం ఏమిటంటే ఏ బడ్జెట్‌ను కూడా వేరు చేసి చూడడానికి వీల్లేదు. దేశ నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ. ప్రతీ బడ్జెట్ ఒక పెద్ద లక్ష్యాన్ని చేరుకునేందుకు ఒక అడుగు అవుతుంది. మన ముందు ఉన్న ఆ పెద్ద లక్ష్యం ఏమిటంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతావని. ప్రతీ సంస్కరణ, ప్రతీ మార్పు ఈ సుదీర్ఘ ప్రస్థానాన్ని దృష్టిలో పెట్టుకొని మాత్రమే చేయాలి."

అదేవిధంగా, ఆర్థిక రంగం గురించి కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్చించారు. దీర్ఘకాలిక ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి బాండ్? మార్కెట్లను మెరుగుపరిచేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడి చట్టాన్ని మరింత అనుకూలంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. "విదేశీ పెట్టుబడి చట్టాన్ని సులభతరం చేస్తున్నాం. పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడానికి మేం ప్రయత్నిస్తున్నాం. దీర్ఘకాలిక ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడా నికి బాండ్ మార్కెట్లను మరింత చురుగ్గా చేయడానికి కూడా చర్యలు తీసుకుంటున్నాం. బాండ్లను కొనుగోలు చేయడం, అమ్మడం వంటి ప్రక్రియను సులభతరం చేస్తున్నాం. దీర్ఘకాలిక వృద్ధికి దోహదపడే బాండ్ మార్కెట్ సంస్కరణలను మనం చూడాలి. స్థిరమైన విదేశీ మూలధనాన్ని ఆకర్షించడానికి మనం సరికొత్త సాధనాలను తీసుకురావాలి. ప్రభుత్వం, పరిశ్రమ, ఆర్థిక సంస్థలు, విద్యాసంస్థల మధ్య ఉమ్మడి వెంచ ర్‌గా స్పష్టమైన సంస్కరణ భాగస్వామ్య చార్టర్?ను అభివృద్ధి చేయాలి" అదేవిధంగా పరిశ్రమలు నూతన ఉత్సాహంతో ముందుకు రావాలని ప్రధాని మోదీ కోరారు. 2026-27 బడ్జెట్‌లో ప్రకటించిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ఆర్థిక సంస్థలు, విద్యా సంస్థల మధ్య సమన్వయం కోసం 'రిఫార్మ్ పార్టనర్‌షిప్ చార్టర్' రూపొందించాలని ప్రధాని ప్రతిపాదించారు. 2047 నాటికి 'వికసిత్? భారత్' లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ పత్రం కీలకపాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# తమిళనాడులో ప్రజాస్వామ్యానికి గొప్ప చరిత్ర




తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్? రాష్ట్ర రాజకీయ పార్టీలతో కీలక సమావేశం నిర్వహించారు. చెన్నైలో జరిగిన ఆ సమావేశంలో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీల ప్రతినిధులు పాల్గొని పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఎన్నికలను ఒకే దశలో నిర్వహించాలని ఎక్కువ పార్టీలు కోరినట్టు అధికారులు తెలిపారు. డబ్బు, బహుమతుల ప్రలోభాలకు కట్టడి విధించాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాన్ని భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిషనర్‌లతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణ, భద్రత, సిబ్బంది శిక్షణ, ఈవీఎంల నిర్వహణ, చట్టవ్యవస్థ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను సమీక్షించారు.

**కఠిన చర్యలు తప్పవు**

రాజకీయ పార్టీలు ఎన్నికల్లో డబ్బు ప్రభావం, ఉచిత పథకాల పంపిణీ వంటి అక్రమాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరాయి. అక్రమాల నివారణకు ఫ్లయింగ్ స్క్వాడ్ల సంఖ్యను పెంచాలని కూడా సూచించాయి. దీనిపై స్పందించిన సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికలు ఎప్పటికీ చట్టబద్ధంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ప్రలోభాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగలా!**

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజాస్వామ్య సంప్రదాయాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. తమిళనాడుకు ప్రజాస్వామ్యంలో గొప్ప చరిత్ర ఉందని, ప్రాచీన కాలంలోనే కుడవోలై విధానం అమల్లో ఉండేదని గుర్తుచేశారు. ఇది ప్రపంచానికి ఆదర్శమని చెప్పారు. ఇటీవల 72 దేశాల ప్రతినిధులతో అంతర్జాతీయ సమావేశం నిర్వహించి, తమిళనాడులో శతాబ్దాల క్రితమే అమలులో ఉన్న ఎన్నికల విధానం గురించి వివరించామని తెలిపారు. ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగలా జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

**ఓటర్ల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యం**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా సాగుతోందని ఆయన తెలిపారు. అర్హులెవరూ తప్పిపోకూడదని, అనర్హులెవరూ జాబితాలో చేరకూడదనే లక్ష్యంతో చర్యలు చేపట్టామని చెప్పారు. తమిళనాడులో అమలు చేస్తున్న విధానం దేశానికి మోడల్‌గా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. ఎన్నికల నిర్వహణలో ఓటర్ల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 75 వేల పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించనున్నారు. వృద్ధులు, వికలాంగులు, గర్భిణులకు ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు అందరికీ సులభంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం మరింతగా!**

ఎన్నికల పారదర్శకతను పెంచేందుకు కొత్త చర్యలు తీసుకున్నట్టు సీఈసీ వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును ఈవీఎంల లెక్కింపుకు ముందే పూర్తి చేయనున్నారు. ప్రతి నియోజకవర్గంలో తప్పనిసరిగా వీవీప్యాట్ స్లిప్‌ల లెక్కింపు జరుగుతుందని స్పష్టం చేశారు. లెక్కింపు అనంతరం అభ్యర్థులు ఫీజు చెల్లించి ఏడు రోజుల లోపు ఈవీఎంలను వీవీప్యాట్‌లతో సరిపోల్చుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. దీనివల్ల ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతుందని చెప్పారు.

**పక్షపాతం లేకుండా విధులు**

ఇటీవల జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఐజీలు, డీఐజీలు, వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించినట్టు తెలిపారు. చట్టవ్యవస్థ పటిష్టంగా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అధికారులు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా, పక్షపాతం లేకుండా విధులు నిర్వర్తించాలని కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమాలను ఉల్లంఘించిన వారిపై జీరో టాలరెన్స్ విధానం పాటిస్తామని హెచ్చరించింది. ఇదిలా ఉండగా, ఎన్నికల తేదీల నిర్ణయంలో పండుగల తేదీలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని రాజకీయ పార్టీలు కోరాయి. దీనిని పరిశీలిస్తామని సీఈసీ హామీ ఇచ్చారు. మొత్తానికి రాబోయే అసెంబ్లీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి సన్నాహాలు జరుగుతున్నాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. రాష్ట్ర ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# రసవత్తరంగా తమిళ రాజకీయాలు

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. దివంగత సీఎం జయలలితకు అత్యంత నమ్మకస్తుడిగా గుర్తింపు పొందిన, మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఓ.పన్నీర్‌సెల్వం (ఓపీఎస్) ఇప్పుడు ప్రత్యర్థి పార్టీలో చేరారు. అధికార ద్రవిడ మున్నేత్ర కళగం (డీఎంకే)లో ఆయన శుక్రవారం అధికారికంగా చేరడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ సమక్షంలో చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ఓపీఎస్‌కు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. అన్నాడీఎంకేలో కీలక పదవులు నిర్వహించిన పన్నీర్‌సెల్వం, 2022లో పార్టీ అంతర్గత అధికార పోరాటం తర్వాత బహిష్కరణకు గురయ్యారు. ఆ తర్వాత మళ్లీ తన మాతృపార్టీలోకి చేరేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో చివరకు రాజకీయ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని డీఎంకేలో చేరినట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు తన కుమారుడు పి. రవీంద్రనాథ్ కుమార్, అనుచరులు కూడా డీఎంకేలో చేరడం విశేషం.

**స్టాలిన్ ఆదేశాల మేరకు పని చేస్తానని స్పష్టం**

డీఎంకేలో చేరిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఓపీఎస్, అన్నాడీఎంకే అధినేత ఎడప్పాడి కె. పళనిస్వామిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "పార్టీకి భవిష్యత్‌లో ఎలాంటి విజయం దక్కకుండా చేసే పరిస్థితిని పళనిస్వామి సృష్టించారు. ఆయన నిరంకుశుడు, అహంకారి. పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నాశనం చేశారు" అంటూ మండిపడ్డారు. గతంలో తనకు జరిగిన విషయాల గురించి ఇప్పుడు ఆలోచించడం లేదని, ఇకపై సీఎం స్టాలిన్ ఆదేశాల మేరకు పని చేస్తానని స్పష్టం చేశారు. స్టాలిన్ నాయకత్వంపై ప్రశంసలు కురిపించిన ఓపీఎస్, "ప్రజల అవసరాలు అర్థం చేసుకుని సంక్షేమ పథకాలు అందిస్తున్న నాయకుడు స్టాలిన్. అందరికీ సమానంగా పాలన అందిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ద్రవిడ సిద్ధాంతాల పరిరక్షణ కోసం డీఎంకే కట్టుబడి ఉంది" అని అన్నారు. ఇకపై తాను కూడా సాధారణ కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఇక అసెంబ్లీలో కూడా ఈ రాజకీయ మార్పు ప్రభావం కనిపించింది. ఓపీఎస్ వర్గానికి చెందిన ఎమ్మెల్యే పి. అయ్యప్పన్, స్టాలిన్ మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటూ ప్రసంగించారు. ముఖ్యంగా పాఠశాల పిల్లల కోసం అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రశంసిస్తూ, "తల్లిలా పిల్లలకు ఆహారం అందించే ప్రభుత్వం ఇది" అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకేనే మళ్లీ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ఈ పరిణామంపై ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా ఎన్‌డీఏ మిత్రపక్షమైన అమ్మ మక్కల్ మున్నేత్ర కళగం ప్రధాన కార్యదర్శి టీటీవీ ధినకరన్ స్పందిస్తూ, "ఓపీఎస్‌కు తనకు నచ్చిన కూటమిలో చేరే హక్కు ఉంది. కానీ జయలలితా వారసత్వాన్ని ఈ నిర్ణయానికి కారణంగా చూపడం సమంజసం కాదు" అన్నారు. ఆ వ్యాఖ్యలు జయలలిత అభిమానులకు ఆమోదయోగ్యం కావని స్పష్టం చేశారు. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల ముందు ఓపీఎస్ నిర్ణయం రాజకీయ సమీకరణాలను మార్చే అవకాశముంది. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో గత ఎన్నికల్లో డీఎంకే కూటమి స్పష్టమైన మెజారిటీ సాధించింది. ఇప్పుడు ద్రవిడ మోడల్ 2.0 నినాదంతో మరోసారి అధికారంలోకి రావాలని స్టాలిన్ ప్రయత్నిస్తున్నారు. మరోవైపు అన్నాడీఎంకే-బీజేపీ కూటమి కూడా గట్టి పోటీకి సిద్ధమవుతోంది. అదనంగా సినీనటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం రంగప్రవేశం చేయడంతో పోటీ త్రిముఖంగా మారే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి, జయలలిత నమ్మిన వ్యక్తిగా ఎదిగిన ఓపీఎస్ ఇప్పుడు ప్రత్యర్థి డీఎంకేలో చేరడం తమిళనాడు రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టే. ఈ నిర్ణయం రాబోయే ఎన్నికలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

# బెల్లంపల్లి అభివృద్ధే మెజారిటీకి కారణం..




ఎమ్మెల్యే గడ్డం వినోద్ సన్మాన సభలో ఓబిసి నాయకుడు బండి ప్రభాకర్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు



**బెల్లంపల్లి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** బెల్లంపల్లిలో నిర్వహించిన కౌన్సిలర్ల సన్మాన సభలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని సభను ఉత్సాహభరితంగా నిర్వహించారు.సభలో ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ...ఎమ్మెల్యే గడ్డం వినోద్ నాయకత్వంలో బెల్లంపల్లిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల వల్లే మున్సిపాలిటీలో మెజారిటీ సాధించగలిగామని అన్నారు.పట్టణంలో మౌలిక వసతులు,రోడ్లు,కాల్వలు,ప్రజాసేవా కార్యక్రమాల అమలు వంటి అంశాల్లో జరిగిన పురోగతిని ప్రజలు గుర్తించి మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు. అభివృద్ధే బెల్లంపల్లికి రక్షగా నిలిచిందని, అయితే కొందరు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీ నాయకులపై వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.అలాంటి వారి పేర్లను ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. త్వరలోనే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుని సస్పెండ్ చేసే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు.ఏది ఏమైనా13వ వార్డులో తాము అధికారంలో ఉన్నా లేకపోయినా జనసేవే తమ లక్ష్యమని బండి ప్రభాకర్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా వచ్చి చెప్పుకోవచ్చని,తన తలుపు ఎప్పుడూ ప్రజలకు తెరిచి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. సన్మాన సభలో నాయకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# డీజీపీ ఆఫీస్ వద్ద కవితను అడ్డుకున్న పోలీసులు,పేదలకు న్యాయం జరుగదా.



కావూరి వెంకటేష్..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర ఆలయం వద్ద జరిగిన చిన్నారి మృతి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత శ్రేణులతో హైదరాబాద్ లోని డీజీపీని వారి కార్యాలయంలో కలిసేందుకు ప్రయత్నించారు.డీజీపీ కార్యాలయం వద్ద పోలీసులు ఆమెను అడ్డుకోవడంతో అక్కడ ఆందోళన చేయవలసి వచ్చిందని తెలంగాణ జాగృతి కార్వాన్ నియోజరవర్గ ఇంచార్జి కావురి వెంకటేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.అనంతరం కవితతో పాటు ఐదుగురు నాయకులకు మాత్రమే డీజీపీని కలిసేందుకు అనుమతి లభించిందన్నారు.ఈ సందర్భంగా కావూరి వెంకటేష్ మాట్లాడుతూ...నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర ఆలయం వద్ద అగ్ర కులాల జాతరను తలపించేలా పెత్తందారి తనంతో నిర్వాహకులు చిన్నారి తల్లిదండ్రులను కులం ఆధారంగా ఆలయ ప్రవేశానికి నిరాకరించారని,నిర్వాహకులకు మధ్య జరిగిన తోపులాటలో నిరుపేద రజకుడు చిల్కేశ్వరం గణేశ్న ఆయన భార్య పక్కకు తీసుకెళుండగా వారి 2నెలల కూతురును నిర్వాహకులు కాలితో తన్నడం వల్లే గాయపడి ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని, జాతరలో కుల వివక్ష జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని కావూరి వెంకటేష్ అన్నారు.దోషులను కాంగ్రెస్ ప్రభుత్వం,పోలీస్ యంత్రాంగం కాపాడేందుకు, జరిగిన ఘటనను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కావూరి వెంకటేష్ ఆరోపించారు.దోషులు ఎంతటి వారైనా కఠిన శిక్ష విధించాలని కోరుతున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేసారు.

# కుమ్మెర గ్రామంలో రజకులపై దాడిని ఖండించిన బీజేపీ కార్పొరేటర్ నాగరాజు



**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజకులైన కీర్తన కుటుంబంపై రెడ్డి వర్గాల వారు జరిపిన దాడిని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల కార్పొరేషన్ 12వ డివిజన్ కార్పొరేటర్ కస్తూరి నాగరాజు శుక్రవారం తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ...కుమ్మెర గ్రామంలో రజకులపై దాడి చేయడం అమానుష ఘటన అని అన్నారు.ఆలయ దర్శనం కోసం వచ్చిన రజక దంపతులను టికెట్ లేదనే కారణంతో వారు గుడిలోకి రానివ్వలేదని,కాళ్లపై పడి దండం పెట్టినా ఆ దంపతులను విక్షణారహింతంగా కొట్టారని తెలిపారు.ఈ దాడిలో రెండు నెలల పసికందును కాళ్లతో తొక్కి చంపడం సహాఅమానవీయ చర్యగా అభివర్ణించారు.చిన్నారి ప్రాణం కోల్పోవడం చాలా బాధాకరమని అన్నా రు. చిన్నారి మరణానికి సంతాపం ప్రకటించారు.12వ డివిజన్ లో గల హనుమాన్ మందిరంలో జరిగే రాములవారి కళ్యాణానికి రజకుల చేతనే తలంబ్రాలు తెప్పించి, ఆలయంలో జరిగే రాములవారి కళ్యాణం కార్యక్రమంలో రజకులకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా చిన్నారి మరణానికి గణ నివాళి అని నాగరాజు తెలిపారు.అగ్రకుల ఆధిపత్యానికి ఇది పరాకాష్ట అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్,డివిజన్ నాయకులు, రజక కుల సంఘనాయకులు పాల్గొన్నారు.

## నవరంగ్ గూడ మసీదు సమస్యలపై తక్షణమే స్పందించిన

ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** వెంకట్ రెడ్డినగర్ డివిజన్ నవరంగ్ గూడ మసీదు అభివృద్ధి,మౌలిక వసతుల కల్పన దిశగా కీలక అడుగు పడింది.ఈ ప్రాంతంలోని మసీదుకు రంజాన్ పండుగ పురస్కరించుకుని ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని వెంకట్ రెడ్డినగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ను కోరగా వెంటనే స్పందించిన ఆయన విషయాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.మసీదులో ఎదురవుతున్న సమస్యలపై పరమేశ్వర్ రెడ్డికి వివరించారు.వెంటనే ఆయన సానుకూలంగా స్పందించారు. రంజాన్ పండుగకు ప్రభుత్వం నుండి ఫండ్స్ రిలీజ్ అయ్యేలా చొరవ చూపుతామని హామీ ఇచ్చారు.మసీదులో నీటి సమస్యను వెంటనే, పరమేశ్వర్ రెడ్డి అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్య పరిష్కరించేలా చూడమని కోరారు.తక్షణ ఉపశమనంగా వాటర్ ట్యాంకర్‌ను పంపించి సమస్యను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు జాంగీర్,మాస్జిద్ మౌలానా, ముస్తఫా, పాషా, అసిఫ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని,సమస్యల పట్ల వేగంగా స్పందించిన పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మార్చి5వ తేదీన ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం..

యువత మై భారత్ పోర్టల్ లేదా ఫోన్ నెంబర్లు పేర్లు నమోదు చేసుకోవాలి..




**ఉప్పల్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని వచ్చే నెల మార్చి5వ తేదీన కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి యువజన వ్యవహారాలు,క్రీడల మంత్రిత్వశాఖ ప్రాయోజకత్వం వహించగా, మేరా యువ భారత్ సహకారంతో నిర్వహించ బడుతోంది. యువతలో ప్రజాస్వామ్య విలువలు, పార్లమెంటరీ వ్యవస్థ,దేశాభివృద్ధి పట్ల అవగాహన పెంపొందించడం ఈకార్యక్రమం ప్రధాన లక్ష్యం,జాతీయ సమస్యలపై యువత తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి ఈయూత్ పార్లమెంట్ ఒక వేదికగా నిలుస్తుంది.ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ పి.జయంతి రెడ్డి మార్గదర్శకత్వం లో, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ప్రశాంత్ ఎం. సమన్వయంతో నిర్వహించబడుతోంది.రంగారెడ్డి జిల్లా యువత ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో పాల్గొనాలని కళాశాల యాజమాన్యం కోరుతోంది.పాల్గొనదలచిన యువత రిజిస్ట్రేషన్ కోసం తప్పనిసరిగా మైభారత్ పోర్టల్ ను సందర్శించాలి.అదనపు వివరాలు మరియు సమాచారం కోసం 9553355828 ఫోన్ నెంబర్లు సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం..

కేశ్వార్ గ్రామంలో చెత్తబుట్టలను పంపిణీ చేసిన సర్పంచ్..

సర్పంచ్ మహాదేవి



**నాగల్ గిద్ద,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ మహాదేవి అన్నారు శుక్రవారం గ్రామంలో నెలకొన్న సమస్యలను గురించి ప్రజలకు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మహాదేవి మాట్లాడుతూ...గ్రామంలో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం చెత్తబుట్టలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, న్యాయవాది సంజీవ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# సమస్య మీది పరిష్కారం మాది..

నెమలి అనిల్ కుమార్
శక్తిసాయినగర్ డివిజన్ భరత్ నగర్ కాలనీ ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ భరోసా





**ఉప్పల్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)**బస్తీబాట కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి డివిజన్ నుండి ఉమ్మడి మల్లాపూర్ శక్తిసాయినగర్ డివిజన్ లో విలీనం అయిన భరత్ నగర్ కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ శుక్రవారం పర్యటించి స్థానికుల మధ్యకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కాలనీలోని తాగునీరు,డ్రైనేజీ,రోడ్లు,దోమల సమస్య ,స్ట్రీట్ లైట్లు వంటి మౌలిక సదుపాయాల పై ప్రజలు వివరించిన సమస్యలను శ్రద్ధగా విని,వాటి పరిష్కారానికి వెంటనే సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ పేర్కొన్నారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో భరత్ నగర్ కాలనీలో ఉన్న అన్ని ప్రధాన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని, కాలనీ ప్రజలకు నెమలి అనిల్ కుమార్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానికులు అలీం,అన్వర్, కలీం, సోహైల్, జునైద్, అఫ్నాన్, అనస్,నజీర్,షేవార్, మొయిజ్, నజీం, ఖాదర్, రహీం,షేరు,సాజిద్,వసీం, అయూబ్, అబ్దుల్, మలేష్ రెడ్డి,మహేష్,సాయి,రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సద్గుణ, మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్, వుండం శ్రీనివాస్,లక్ష్మీపతి,సురేష్ గౌడ్,కంపెల్లి శివ,అన్వర్,ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు బాతరాజు రాహుల్, సాయి, సురేష్, రఘు, కృష్ణ, రాకేష్, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక పరీక్షల దృశ్యా విద్యార్థులు ఒత్తిడికి లోను కావద్దు..



**మందమర్రి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** పదో తరగతి వార్షిక పరీక్షల దృష్ట్యా విద్యార్థులు శారీరక ఒత్తిడికి గురికావద్దని,మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,సిహెచ్ఓ కాకిరాల వెంకటేశ్వర్లు సూచించారు .పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి నివారణపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ.. .విద్యార్థులు పరీక్షల ఒత్తిడికి గురికాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం,దురలవాట్లకు దూరంగా ఉండడం, సమతుల ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని వారు సూచించారు. రోజుకు కనీసం ఎనిమిది గంటల నిద్రతో పాటు వ్యాయామం కూడా చేయాలని, సుదీర్ఘ సమయం చదువుకు కేటాయించి శారీరక అలసటకు గురికావద్దని సూచించారు.బోర్డు పరీక్షలు రాసే విద్యార్థులకు తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ప్రోత్సాహం పటిష్ఠమైన మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు.మనసు,శరీరం ఆరోగ్యంగా ఉండేందుకు సమయాన్ని సమతుల్యంగా వినియోగించుకోవాలని,ఏకాగ్రత పెంపొందించుకోవాలని సూచించారు.అలాగే రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో సమతుల ఆహారం అందించడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులను నివారించేందుకు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ అవసరమైతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు మాధవి, ఆరోగ్య అధికారి జయవంతరావు,ఆరోగ్య సిబ్బంది పద్మ, లలిత, సురేఖ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్ పక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలని జోనల్ కమిషనర్ ను కోరిన ఉప్పల్ అఖిలపక్ష నాయకులు





**ఉప్పల్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)**ఉప్పల్ అఖిల పక్షం నాయకులు శుక్రవారం ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాను కలిశారు.కలిసి ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా నియమావళి ప్రకారం సర్ ప్రక్రియ సక్రమంగా పారదర్శకతగా జరగాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.బి ఎల్ఓలు హౌస్ వెరిఫికేషన్ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మ్యాపింగ్ తో పాటు ఓట్ డిలీషన్స్ కుడా పారదర్శకంగా జరగాలని జోనల్ కమిషనర్ రాధిక గుప్తకి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ప్రక్రియ సక్రమంగా జరిగేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని వారికి హామీ ఇచ్చారు.ఎక్కడైనా సక్రమంగా జరగకపోతే తన దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు.బిఎల్ ఓలపై ఎప్పటి కప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ, బిఆర్ఎస్ ,టిడిపి,సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

**చిలుకూరు బాలాజీ ఆలయ పూర్వ ప్రధాన అర్చకుడు సౌందర్ రాజన్ కన్నుమూత..**

**రంగారెడ్డి,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** చిలుకూరు బాలాజీ ఆలయ పూర్వ ప్రధాన అర్చకుడు సౌందర్ రాజన్ (90)కన్నుమూశారు.గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన..శుక్రవారం చిలుకూరులోని నివాసంలో తుదిశ్వాస విడిచారు.ఈ మేరకు ఆయన తనయుడు,ఆలయ ప్రస్తుత ప్రధాన అర్చకుడు రంగరాజన్ వెల్లడించారు. కాగా,సౌందరరాజన్ తన అర్చక సాంప్రదాయాన్ని కొనసాగిస్తూనే ఉన్నత విద్యనభ్యసించాడు .కామర్స్ లెక్చరర్గా చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ స్థాయికి ఎదిగారు.ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్ గా పదవి విరమణ పొందిన తరువాత ఆలయంలో ఉంటూ ఆలయ అభివృద్ధికి కృషి చేసిన ఆయన చిలుకూరు బాలాజీ ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.వీసాల దేవుడిగా నామకరణం వచ్చే విధంగా కృషి చేశారు.సౌందర్‌రాజన్ మరణవార్త తెలిసి అర్చక లోకం విషాదంలో మునిగిపోయింది. సౌందర్‌రాజన్ మృతికి సంతాపం తెలిపారు. కుటుంబానికి ధైర్యం ప్రసాదించాలని దైవాన్ని వేడుకుంటున్నారు.

## ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా..

15వ వార్డు కౌన్సిలర్ వేణుగోపాల్ గౌడ్



**మేడ్చల్ ఫిబ్రవరి27(సూర్యరేఖ)** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని15వ వార్డు బర్మాజిగూడలో గ్రామ ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకొని వార్డు కౌన్సిలర్ వేణుగోపాల్ గౌడ్ తన సొంత నిధులతో బోర్ వేయించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వార్డు పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తానని వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ దుద్దు సంజీవ రావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదిరెడ్డి,అంజి రెడ్డి,శ్రీధర్,బట్టు మధు, సత్యనారాయణ,భిక్షపతి,మహేష్, శంకర్, దేవేందర్, వీరేష్, వెంకటేష్, సహదేవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువ నాయకులు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఇళ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా.

నిరాశ్రయులైన1895 మందికి కెసిఆర్ నాయకత్వంలో గృహాలు నిర్మిస్తాం..

గున్నాల రంగారెడ్డి



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి 27(సూర్యరేఖ)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పేదవాడికి గూడు కల్పించాల్సింది పోయి,ఉన్న ఇళ్లను కూల్చి రోడ్డున పడేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే.? అని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి నిప్పులు చెరిగారు.ఈ సందర్బంగా గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ... ఖమ్మం నగరం వెలుగుమట్ల(వినోబా భావే కాలనీ)లో కాంగ్రెస్ ప్రభుత్వం దమనకండతో నిర్దాక్షిణ్యంగా జరిపిన అక్రమ కూల్చివేతలను ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.కాంగ్రెస్ సర్కార్ అవలంబిస్తున్న దమనకాండపై స్థానిక మంత్రుల అక్రమ ప్రయోజనాలపై ఘాటు విమర్శలు చేశారు.వెలుగుమట్ల భూముల నేపథ్యాన్ని వివరిస్తూ గున్నాల రంగారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.భూదాన్ అంటేనే పేదల ఆస్తి అనాడు వినోబా భావే,వారి స్ఫూర్తితో నిరుపేదలకు ఇచ్చిన భూమి ఇది అన్నారు.2014ఏప్రిల్లో అప్పటి ప్రభుత్వం1895 మందికి 100గజాల చొప్పున పక్కాగా పట్టాలు ఇచ్చింది.ఇవాళ ఏ అధికారికి,ఏ మంత్రికి కూల్చివేతలు అక్రమం అని చెప్పే దమ్ము దైర్యం లేదని గున్నాల రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.రానున్నకాలంలో కెసిఆర్ నాయకత్వంలో నిరాశ్రయులైన1895 మందికి గృహాలు నిర్మించి ఇస్తారని కేటీఆర్ హామీ ఇచ్చారన్నారు.


## కాలాపత్తర్,కామాటిపుర పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లు,వారి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్..




**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి27(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ జోన్ డిసిపి శ్రీనివాస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో కాలాపత్తర్ మరియు కామాటిపుర పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లు,వారి కుటుంబ సభ్యుల కోసం సమగ్ర కౌన్సెలింగ్ చేసి,సంక్షేమ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిసిపి శ్రీనివాస్ రౌడీ షీటర్లు మరియు వారి కుటుంబ సభ్యులతో ముఖాముఖి మాట్లాడారు.క్రమశిక్షణతో కూడిన,చట్టబద్ధమైన, శాంతియుతమైన జీవితాన్ని గడపాలని,నేర కార్యకలాపాలకు శాశ్వతంగా దూరంగా ఉండి సమాజంలో కలిసిపోవాలని వారికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమ ముఖ్యాంశాలు..పునరావాస మద్దతు..వారు సమాజంలో గౌరవంగా బ్రతికేందుకు పోలీస్ శాఖ నుండి పూర్తి సహకారం ఉంటుందని డిసిపి భరోసా ఇచ్చారు. సంక్షేమ సహాయం.. సామాజిక బాధ్యతలో భాగంగా 19మంది రౌడీ షీటర్ల కుటుంబాలకు ఉచితంగా రేషన్ కిట్లను పంపిణీ చేశారు. విద్యా అవకాశాలు..ఈ కుటుంబాల్లోని పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం, ఆసక్తి గల విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశం కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవగాహన.. వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఫలక్నుమా ఏసీపీ ఎం.ఏ .జవీద్,కాలాపత్తర్ ఇన్స్పెక్టర్ ఖలీల్ పాషా,డిఐ శ్రీసత్యం,కామాటిపుర డిఐ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాకాస టీజర్ విడుదల తేదీ ఫిక్స్

మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ మూవీలతో మంచి గుర్తింపును సంపాదించుకున్న నటులలో సంగీత్ శోభన్ ఒకరు. ఈయన ఇప్పటివరకు తక్కువ సినిమాల్లో నటించినా మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు. ప్రస్తుతం ఈ నటుడు రాకాస అనే చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. ఇందులో నయన్ సారిక హీరోయిన్గా కనిపించనుండగా, పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదల ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్న ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహిస్తుంది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3వ తేదీన విడుదల చేయనున్నారు. ఈ మూవీ విడుదల తేదీ దగ్గర పడడంతో ప్రమోషన్ల స్పీడును పెంచారు. తాజాగా ఈ మూవీ యూనిట్ ఈ సినిమాకు సంబంధించిన టీజర్ విడుదల తేదీని అనౌన్స్ చేసింది. మార్చి 1వ తేదీన ఈ చిత్ర టీజర్ను రిలీజ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ మూవీ టీజర్ గనుక ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నట్లయితే ప్రేక్షకుల్లో ఈ హర్రర్ ఫాంటసీ చిత్రంపై అంచనాలు భారీగా పెరిగే అవకాశం చాలా వరకు ఉంది. కొన్ని రోజుల క్రితం నిహారిక ఈ సినిమా ఈవెంట్ లో మాట్లాడుతూ... ఇదొక వినూత్నమైన ఫాంటసీ కామెడీ డ్రామా అని, ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని ధీమా వ్యక్తం చేసింది. గతంలో నిహారిక, సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో రూపొందిన ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ అనే వెబ్ సిరీస్ను కూడా నిర్మించింది. దీనికి మంచి ప్రేక్షకాదరణ లభించింది. మరి వీరి కాంబోలో రూపొందుతున్న రాకాస చిత్రం జనాల్ని ఆకట్టుకుంటుందో లేదో చూడాలి.




# సూపర్ హిట్ కాంబోలో సాయి పల్లవి

సూపర్ హిట్ కాంబో విజయ్ సేతుపతి, మణిరత్నం మరోసారి జతకట్టబోతున్నారు. లైకా ప్రొడక్షన్స్ సమర్పణలో మద్రాసు టాకీస్ బ్యానర్‌పై రూపొందిన 'చెక్క చివంద వానమ్' అనే చిత్రంతో ఇప్పటికే ఈ కాంబో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ మూవీ తెలుగులో 'నవాబ్' పేరుతో విడుదలైంది. అయితే ఇప్పుడు విజయ్ సేతుపతి, మణిరత్నం కాంబోలో రాబోతున్న ఈకొత్త సినిమా మునుపటి ప్రాజెక్ట్ కంటే పూర్తిగా భిన్నంగా ఉంటుందని ఇప్పటికే సేతుపతి పంచుకున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ కూడా కంప్లీట్ అయినట్లు తమిళ వర్గాల్లో టాక్ నడుస్తుంది. దీంతో ఈ చిత్రం ఎప్పుడు పట్టాలెక్కనుందని ఆడియన్స్ చూస్తుండగా.. తాజాగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ బజ్ నెట్టింట దర్శనమిచ్చింది. ఇందులో ఫిమేల్ లీడ్ కోసం నేచురల్ బ్యూటీ సాయిపల్లవిని సంప్రదించారని సమాచారం. కథ నచ్చడంతో సాయి పల్లవి కూడా ఈ ప్రాజెక్ట్ ఓకే చేసిందని తెలుస్తుండగా.. దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది.



# మరో భారీ మల్టీ స్టారర్ రెడీ

బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి తన మచ్ ఎవైటెడ్ నెక్స్ట్ మూవీ అనౌన్స్‌మెంట్‌తో మరోసారి అందరిలో ఆసక్తిని పెంచారు. వరుసగా తొమ్మిది బాక్సాఫీస్ విజయాలతో అదరగొట్టిన అనిల్ రావిపూడి కొత్త ప్రాజెక్ట్‌లో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా నటించనున్నారు. ఈ2, ఈ3, సంక్రాంతికి వస్తున్నం వంటి బ్లాక్‌బస్టర్ ఎంటర్‌టైనర్‌ల తర్వాత అనిల్, వెంకటేష్ కలయికలో వస్తున్న ఐదవ చిత్రం కావడం విశేషం. అలాగే సంచలనాత్మక బ్లాక్‌బస్టర్ పటాస్ తర్వాత కళ్యాణ్ రామ్‌తో రెండవ చిత్రం. దర్శకుడు అనిల్ రావిపూడి దగ్గుబాటి, నందమూరి కుటుంబాల నుంచి వచ్చిన స్టార్స్‌ని కలిపి ఈ కొత్త చిత్రాన్ని ఒక క్లీన్, టిపికల్ అనిల్ ఎంటర్‌టైనర్‌గా అందరికీ కనెక్ట్ అయ్యే కథాంశంతో రూపొందిస్తున్నారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యే కంప్లీట్ ఎంటర్టైనర్‌గా ఉండబోతుంది. ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉంది, ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న భారీ అంచనాలను తగ్గట్టుగా దర్శకుడు స్క్రిప్ట్‌ను జాగ్రత్తగా మెరుగుపరుస్తున్నాడు. సాంకేతిక బృందం గురించి వివరాలు, ఇతర నటీనటుల వివరాలు త్వరలో తెలియజేస్తారు. ఈ చిత్రం 2027 సంక్రాంతికి విడుదల కానుంది.


# 22 ఏళ్లకే హీరోయిన్.. ఇప్పుడు అలాంటి పరిస్థితుల్లో బ్యూటీ

సినిమా ఇండస్ట్రీలో కొంతమందికి ఎన్నో సినిమాల్లో నటించినా రాని క్రేజ్, కొంతమంది బ్యూటీలకు మాత్రం ఒక్క సినిమాతోనే ఓవర్ నైట్ లో వచ్చేస్తూ ఉంటుంది. అలా ఒక్క సినిమాతో అదిరిపోయే రేంజ్ క్రేజ్ రావాలంటే, కచ్చితంగా ఆ సినిమా సూపర్ సాలిడ్ విజయాన్ని అందుకుని ఉండాలి, లేదంటే అందులో ఆ నటి మంచి నటననైనా కనబరిచి ఉండాలి. అలా చేసిన మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని, ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్ క్రేజ్ను సంపాదించుకున్న బ్యూటీలలో అనీత్ పద్ద ఒకరు. ఈమె పోయిన సంవత్సరం విడుదల అయిన సయ్యారా చిత్రంతో వెండితెరకు పరిచయం అయింది. ఈ బాలీవుడ్ చిత్రం పెద్దగా అంచనాలు లేకుండా విడుదల అయింది. కానీ రిలీజ్ అయిన తర్వాత మాత్రం అద్భుతమైన రీతిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. దానితో ఈ మూవీ ఏకంగా ప్రపంచవ్యాప్తంగా 570 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి, పోయిన సంవత్సరం హిందీ సినీ పరిశ్రమలో భారీ విజయాన్ని అందుకున్న సినిమాల లిస్టులో చేరిపోయింది. ఈ చిత్రం పోయిన సంవత్సరం జూలై 18వ తేదీన విడుదల అయింది. ఈ చిత్రం విడుదల అయిన సమయానికి ఈ ముద్దుగుమ్మ వయస్సు కేవలం 22 సంవత్సరాలు మాత్రమే. 22 సంవత్సరాల వయస్సులోనే ఈమెకు అద్భుతమైన విజయం దక్కడంతో ఓవర్ నైట్ లో ఈమెకు స్టార్ హీరోయిన్ క్రేజ్ వచ్చింది. అలాగే ఈ సినిమా చూసిన వారంతా కూడా ఇందులో అనీత్ పద్ద నటన అద్భుతంగా ఉందని, ఈ బ్యూటీకి చాలా మంచి ఫ్యూచర్ ఉందని ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మొదటి చిత్రంతోనే మంచి విజయాన్ని అందుకున్న ఈమె ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో అద్భుతమైన క్రేజ్ ఉన్న నటిగా గుర్తింపును సంపాదించుకుంది.





# మెగా ఫ్యామిలీలో మోగనున్న పెళ్లి బాజాలు



మెగా ఫ్యామిలీలో పెళ్లి బాజాలు మోగబోతున్నాయి. నిర్మాత అల్లు అరవింద్ తనయుడు, హీరో అల్లు శిరీష్ వివాహ తేదీ దగ్గరపడుతుండటంతో సెలబ్రేషన్స్ మొదలెట్టారు. తన ప్రియురాలు నయనికతో కలిసి మార్చి 6వ తేదీన పెళ్లిపీటలు ఎక్కబోతున్నట్లు అధికారికంగా ప్రకటంటించారు. మార్చి 2వ తేదీన అల్లు స్టూడియోస్‌లో ప్రీవెడ్డింగ్ సెలబ్రేషన్స్ ఉంటాయని పేర్కొన్నారు. ఈ మేరకు శిరీష్ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. దీంతో అల్లు వారి ఇంట వేడుకలు ఆరంభం అయ్యాయి. ప్రస్తుతం హల్దీ ఫంక్షన్ వేడుకగా సాగుతోంది. దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలను అల్లు శిరీష్ వదిన, అల్లు అర్జున్ భార్య స్నేహా రెడ్డి సోషల్ మీడియాలో విడుదల చేశారు. అల్లు శిరీష్, నయనికల నిశ్చితార్థ వేడుక గత ఏడాది అక్టోబర్ 31వ తేదీన జరిగిన విషయం తెలిసిందే. కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది అల్లు అరవింద్ కుటుంబం. ఈ సందర్భంగా వారు ఉంగరాలు మార్చుకున్నారు. అప్పట్లో పెళ్లి తేదీని వెల్లడించలేదు. ఈ ఏడాది పెళ్లి జరుగుతుందనే హింట్ అప్పుడే ఇచ్చారు. దీనికి అనుగుణంగానే తాజాగా మార్చి 6వ తేదీన ముహూర్తాన్ని ఖరారు చేశారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,